స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 149 | శనివారం, అక్టోబర్ 17, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 149 | SATURDAY, OCTOBAR 17, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


## బొగ్గు నుంచి బుల్లెట్ వేగం వరకు..

- రాష్ట్ర ప్రయోజనాలపై 8 కీలక ప్రతిపాదనలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి తుమ్మల వినతులు
- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి రూ.100 కోట్ల సీఎస్ఆర్ నిధులు కోరిన మంత్రి
- మంత్రి సానుకూలం

2

## హైదరాబాద్‌లో కార్ల తయారీ
# ప్లాంట్ పెట్టండి

### తెలంగాణలో పెట్టుబడులకు హ్యుందాయ్‌కు ఆహ్వానం

- జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో పరిశోధన కేంద్రం
- 678 ఎకరాల్లో సమీకృత అంతర్జాతీయ పరిశోధన కేంద్రం
- 4,276 మందికి ఉపాధి అవకాశాలు
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణను వాహన తయారీ రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సంస్థ యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో తయారీ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం బోధి పెవిలియన్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

**రూ.8,528 కోట్లతో భారీ ప్రాజెక్టు**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని జాతీయ పెట్టుబడులు, తయారీ మండలి పరిధిలో 678 ఎకరాల్లో హ్యుందాయ్ సమీకృత ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని విడతలవారీగా ఏర్పాటు చేయనున్నారు. రూ.8,528 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రాబోయే కొద్ది నెలల్లోనే నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు.

**వాహన పరిశోధన, పరీక్షలకు కీలక కేంద్రం**

హైదరాబాద్ హైటెక్ సిటీలో హ్యుందాయ్ ఇప్పటికే రెండు దశాబ్దాలుగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వాహన ఇంజినీరింగ్‌కు మద్దతుగా పనిచేస్తున్న ఈ కేంద్రం సామర్థ్యాలను మరింత విస్తరించేలా జహీరాబాద్‌లో ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి, వాహన పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వాహనాల రూపకల్పన, పనితీరు పరీక్షలు, ధ్రువీకరణ, నాణ్యతా ప్రమాణాల పరిశీలనతోపాటు ఇంజినీరింగ్ ప్రక్రియల మెరుగుదలకు ఈ కేంద్రం దోహదపడనుంది. దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్య ప్రాంతంలో ఉండటం, హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటం పెట్టుబడులకు అనుకూలమని సీఎం తెలిపారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలతో మిగతా 2లో..



# కాలం తెచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు!

- నీటిని వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైంది
- సింగరేణి, విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- నర్సంపేటలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

హైదరాబాద్ అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు ప్రకృతి వైపరీత్యాలే కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గోదావరి, కృష్ణా నదుల్లో అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోకుండా దిగువకు వదిలేశారని విమర్శించారు. కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని వినియోగించి ఉంటే తెలంగాణలో కరువు పరిస్థితులు ఏర్పడేవి కావన్నారు. నర్సంపేట నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 1 నుంచి ఇప్పటివరకు 750 టీఎంసీలకు పైగా గోదావరి నీటిని, 250 టీఎంసీల కృష్ణా జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం దిగువకు వదిలిందని కేటీఆర్ పేర్కొన్నారు. కన్నెపల్లి, దేవాదుల పంపులను సక్రమంగా వినియోగించి గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులను నింపే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోలేదన్నారు. పాలమూరు–రంగారెడ్డి, కృష్ణా ఎత్తిపోతల పథకాల పంపులను నడపకుండా నీటిని వృథా చేశారని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు వచ్చే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు మార్చి నుంచే హెచ్చరించినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. ఆరు నెలల ముందే కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసుకోవాలని తమ పార్టీ సూచించిందని, కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని వినియోగించుకోవాలని కోరినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. ఫలితంగా సాగునీరు, తాగునీటి కొరత పెరిగి పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

**ఏపీలో జల వినియోగం.. తెలంగాణలో కరువు పరిస్థితులా?**

ఆంధ్రప్రదేశ్‌లో పట్టిసీమ, పోతిరెడ్డిపాడు తదితర మార్గాల మిగతా 2లో..




## తెలంగాణలో పెట్టుబడులకు
# తరలిరండి

- బెంగళూరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026' రోడ్‌షో
- తెలంగాణ, కర్ణాటక ఒకే విలువ ఆధారిత గొలుసులో రెండు భాగాలు: మంత్రి శ్రీధర్‌బాబు
- ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్, సెమీకండక్టర్ల రంగాల్లో భాగస్వామ్యాలకు ఆహ్వానం

హైదరాబాద్ అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఒకే విలువ ఆధారిత పారిశ్రామిక గొలుసులో రెండు భాగాలుగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కర్ణాటకకు చెందిన పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. మిగతా 2లో..

## ఢిల్లీ బంద్..
# వ్యాపారులకు భారీ నష్టం

- కన్నాట్ ప్లేస్ మూసివేతతో రోజుకు రూ.200 కోట్ల నష్టం?
- వ్యాపారుల పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీం నిరాకరణ
- చిన్న వ్యాపారుల జీవనోపాధిపై ధర్మాసనం ఆందోళన
- ఆంక్షలు చట్టవిరుద్ధమైతే పరిహారం ఇప్పిస్తామని స్పష్టీకరణ



న్యూఢిల్లీ: ఢిల్లీలోని ప్రముఖ వాణిజ్య ప్రాంతం కన్నాట్ ప్లేస్‌లో నిరసన కార్యక్రమం నేపథ్యంలో సెంట్రల్ పార్కును మూసివేయడంపై వివాదం నెలకొంది. కాక్‌రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతిపాదించిన 'లెహ్రాదో తిరంగా' నిరసన కార్యక్రమం కారణంగా పార్కును మూసివేయడాన్ని వ్యతిరేకిస్తూ వ్యాపార సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ మూసివేత వల్ల తమ వ్యాపార కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, రోజుకు సుమారు రూ.200 కోట్ల మేర నష్టం వాటిల్లుతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పండగల సమయంలో వినియోగదారుల రాకపోకలు తగ్గిపోవడం, వ్యాపార లావాదేవీలు నిలిచిపోవడం వల్ల చిన్న దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొంటున్నారు. ఢిల్లీ కిరాణా మిగతా 2లో..



# సిలిండర్ పేలి వ్యక్తి మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- సిలిండర్‌లో గ్యాస్ నింపుతుండగా ఘటన చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురంలోని ఇండస్ట్రియల్ పార్కులో ఘటన

చౌటుప్పల్, (వార్తా వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని మల్కాపురం గ్రామంలో ఉన్న ఐటీ పార్కులో గల ఆక్సి నౌ మెడికల్ అండ్ ఇండస్ట్రియల్ గ్యాసెస్ కంపెనీలో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ఘోర మిగతా 2లో..

# అట్టుడికిన హస్తిన



## ఢిల్లీలో తిరంగా ర్యాలీ
# ఉద్రిక్తం

- సెంట్రల్ పార్కు మూసేసినా దూసుకొచ్చిన నిరసనకారులు
- జాతీయ జెండాలతో వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, ఆప్, వామపక్ష శ్రేణులు
- దీప్కే, నేహా బోరా సహా 150 మంది అరెస్టు
- త్రివర్ణ పతాకం పాకిస్థాన్‌లో ఎగరేయాలా?: కేజ్రీవాల్
- అణచివేత చర్యలు అప్రకటిత ఎమర్జెన్సీ లాంటివే: మమత

2 లో..



# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- కనకదుర్గమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, సారె సమర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు దంపతులు
- ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు

2 లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 149 శనివారం 17 అక్టోబర్, 2026

# హైదరాబాద్‌లో కార్ల తయారీ ప్లాంట్ పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

పాటు భవిష్యత్తులో ఓడరేవులకు వేగవంతమైన అనుసంధానం కల్పించే ప్రణాళికలు ఉన్నాయని వివరించారు. ప్రత్యేక వాహన తయారీ సమూహాలు, పెరి-అర్బన్ ప్రాంతాల అభివృద్ధి ద్వారా పారిశ్రామిక విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

**తెలంగాణ రైజింగ్–2047 లక్ష్యాలకు అనుగుణం**

2024 ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో హ్యుందాయ్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో జహీరాబాద్ పరిశోధన, అభివృద్ధి కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం వివరించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు హాజరుకావాలని హ్యుందాయ్ యాజమాన్యాన్ని ఆహ్వానించారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ సాంకేతిక, అధునాతన ఇంజినీరింగ్ కేంద్రంగా బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్–2047 దార్శనికతకు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామిగా కొనసాగుతామని పేర్కొన్నారు. సమావేశంలో సీఎం సలహాదారు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.<



# కరువుపై ముందస్తు చర్యల్లో సీఎం విఫలం

రైతులు, కూలీలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

కూలీలకు ఏడాదికి రూ.12 వేల సాయం, బీమా కల్పించాలి

యాదాద్రి విద్యుత్ కేంద్రం ప్రైవేటీకరణ ప్రయత్నాలను బయటపెట్టాలి

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

కరువు ముప్పుపై ముందస్తు హెచ్చరికలు వచ్చినప్పటికీ చర్యలు చేపట్టడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. పరిస్థితి చేయిదాటిన తర్వాత రైతులు త్యాగాలు చేయాలని చెప్పడం సరి కాదన్నారు. కరువును ఎదుర్కొనేందుకు ముందుచూపుతో వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి, ఇప్పుడు చేతులెత్తేసినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు వచ్చే ప్రమాదం ఉందని జనవరి నుంచే హెచ్చరికలు ఉన్నాయని, ఆగస్టులో 28 శాతం లోటు వర్షపాతం నమోదైనప్పుడే ప్రభుత్వం అప్రమత్తమై ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని కవిత అన్నారు. ఇతర రాష్ట్రాలు కరువు మండలాలను ప్రకటించి కేంద్రానికి నివేదికలు పంపాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆలస్యంగా సమీక్షలు నిర్వహిస్తోందని విమర్శించారు. కరువు ప్రభావిత రైతులకు ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇస్తారంటూ ప్రచారం జరుగుతున్నప్పటికీ, ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయలేదన్నారు.

**రూ.12 వేలు, బీమా ఇవ్వాలి**

యాసంగిలో పంటలు సాగు చేయకపోతే రైతులతోపాటు వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానికంగా పనులు లేక వలసలు పెరుగుతున్నాయని, కర్ణాటకకు పనుల కోసం వెళ్తున్న కూలీలు ప్రమాదాలకు గురైతే వారి కుటుంబాలు దిక్కులేనివిగా మారుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెంచేందుకు కేంద్రంతో ముందుగానే చర్చలు జరపాల్సిందని అభిప్రాయపడ్డారు.

**ప్రాజెక్టులు పూర్తి చేయడంలో జాప్యం**

పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయలేదని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టలేదని కవిత విమర్శిం చారు. వచ్చే వర్షాకాలంలోగా మేడిగడ్డ మర మ్మతులు పూర్తి చేసి గోదావరి జలాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను కూడా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు!

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా నీటిని వినియోగించుకుంటున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కుప్పం వరకు నీటిని తీసుకెళ్తున్నారని పేర్కొంటూ, తెలంగాణలో మాత్రం సాగునీటి ప్రాజెక్టులను సక్రమంగా వినియోగించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ నుంచి దిగువకు వెళ్తున్న నీటితో ఏపీ ప్రాజెక్టులు నిండుతుంటే, ఇక్కడ పంటల సాగు నిలిపివేయాలని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.



**సింగరేణి, విదేశీ బొగ్గు కొనుగోళ్లపై విచారణ జరపాలి**

సింగరేణి బొగ్గు కొనుగోళ్లు, ప్రతిపాదిత విదేశీ బొగ్గు ఒప్పందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. సింగరేణిలో అక్రమాలు జరిగాయని తాము ఆరోపిస్తే, లేఖ రాస్తే విచారణకు ఆదేశిస్తానని సీఎం చెప్పారని గుర్తుచేశారు. మాటలకే పరిమితం కాకుండా విచారణకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. విదేశాల నుంచి బొగ్గు కొనుగోలు చేయడం వెనుక కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని కేటీఆర్ ఆరోపించారు. సింగరేణిలో టన్ను బొగ్గు సుమారు రూ.3,800కు లభిస్తుంటే, విదేశీ బొగ్గుకు రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ వ్యత్యాసంపై సమగ్ర విచారణ జరగాలని కోరారు. సింగరేణి ఉత్పత్తి తగ్గించడం వల్లే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో బొగ్గు కొరత ఏర్పడిందని, సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను పెండింగ్‌లో ఉంచి ఇప్పుడు సింగరేణినే నిందిస్తున్నారని విమర్శించారు.

**విద్యుత్ కొనుగోళ్లలో ప్రభుత్వ ద్వంద్వ వైఖరి**

గతంలో ఛత్తీస్‌గఢ్ నుంచి యూనిట్ విద్యుత్‌ను రూ.3.90కు కొనుగోలు చేసినప్పుడు కాంగ్రెస్ నేతలు విమర్శించారని, ఇప్పుడు యూనిట్‌కు రూ.15 చెల్లించి కొనుగోలు చేయాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. గతంలో వ్యవసాయ పంపుసెట్లు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అందించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్ సరఫరాను సరిగా నిర్వహించలేకపోతోందని విమర్శించారు.

**నర్సంపేట అభివృద్ధికి అండగా ఉంటాం**

నర్సంపేట నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టాలనుకున్న అభివృద్ధి పనులను పూర్తి చేయిస్తానని ప్రకటించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి, పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బొగ్గు నుంచి బుల్లెట్ వేగం వరకు..

**హైదరాబాద్, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ అభివృద్ధి, రైతుల సంక్షేమం, విద్యుత్ అవసరాలు, పారిశ్రామిక ప్రగతి, రైల్వే అనుసంధానం, విద్యా పరిశోధన రంగాల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక ప్రతిపాదనలు సమర్పించారు. శుక్రవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన.. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది ప్రధాన అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. వీటిపై కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించడంతోపాటు, కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయానికి నిధుల అంశంపై కోల్ ఇండియా సంస్థ ఎండీతో ఫోన్‌లో మాట్లాడారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరిన విధంగా మహానది బొగ్గు క్షేత్రాల నుంచి బొగ్గును కేటాయించాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలకమైన ఈ కేంద్రానికి నిరంతరాయంగా బొగ్గు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



**సింగరేణికి సత్తుపల్లి బ్లాక్–3**

సత్తుపల్లి బ్లాక్–3 బొగ్గు గనిని సింగరేణి కాలరీస్‌కు కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. సింగరేణికి సమీపంలో ఉన్న ఈ బ్లాక్‌ను సంస్థకు అప్పగిస్తే ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకోవచ్చని వివరించారు. తద్వారా తవ్వకాలను వేగంగా ప్రారంభించడంతోపాటు అదనపు భూసేకరణ అవసరాన్ని, పర్యావరణంపై ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**యూరియా సరఫరాకు శాశ్వత పరిష్కారం**

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో సాంకేతిక సమస్యలతో ఉత్పత్తికి అంతరాయాలు ఏర్పడుతున్నాయని తుమ్మల కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరాపై ప్రభావం పడకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖతో సమన్వయం చేసి తెలంగాణ అవసరాలకు అనుగుణంగా యూరియా కేటాయింపులు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

**విశ్వవిద్యాలయానికి రూ.100 కోట్ల నిధులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు మంజూరు చేయాలని మంత్రి కోరారు. ఎర్త్ సైన్సెస్, మైనింగ్, భూగర్భ శాస్త్రం, పర్యావరణ అధ్యయనాల్లో ఉన్నత ప్రమాణాలతో పరిశోధనలు చేపట్టేందుకు ఆధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు అవసరమని వివరించారు. ఈ ప్రతిపాదనపై కిషన్‌రెడ్డి స్పందిస్తూ కోల్ ఇండియా ఎండీతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

**కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని తుమ్మల విజ్ఞప్తి చేశారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే గిరిజన ప్రాంతాలకు రవాణా అనుసంధానం మెరుగుపడటంతోపాటు పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో తదుపరి చర్యలు వేగంగా చేపట్టాలని కోరారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని మంత్రి కోరారు. సత్తుపల్లి–కొవ్వూరు, పెనుబల్లి–కొండపల్లి రైల్వే లైన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మార్గాలు అందుబాటులోకి వస్తే వ్యవసాయ ఉత్పత్తులు, పారిశ్రామిక సరుకుల రవాణా సులభమవుతుందని, వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగేందుకు వీలుంటుందని వివరించారు. పాండురంగాపురం–మల్కన్‌గిరి రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది భద్రాచలంలో జరగనున్న గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేలోగా సారపాక వరకు రైల్వే సదుపాయం అందుబాటులోకి తీసుకురావాలని తుమ్మల కోరారు. ఈ మార్గం పూర్తయితే గిరిజన, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతోపాటు, భద్రాచలం సీతారామచంద్రస్వామి దర్శనానికి, పుష్కరాలకు వచ్చే భక్తులకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.

**సానుకూలంగా స్పందించిన కిషన్‌రెడ్డి**

రాష్ట్ర ప్రయోజనాల కోసం తుమ్మల సమర్పించిన ప్రతిపాదనలపై కిషన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని సమాచారం. సంబంధిత శాఖలతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు సరఫరా, రైతులకు ఎరువుల లభ్యత, సింగరేణి అభివృద్ధి, ఉన్నత విద్య, విమానాశ్రయం, రైల్వే ప్రాజెక్టుల పురోగతికి సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి.

# సిలిండర్ పేలి వ్యక్తి మృతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం జరిగింది. సిలిండర్‌లో గ్యాస్ నింపుతుండగా ఒక్కసారిగా సంభవించిన పేలుడు తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదంలో కంపెనీలో డైలీ లేబర్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ కుమార్ (21), (నివాసం మల్కాపురం గ్రామం) అక్కడికక్కడే మృతి చెందాడు.అదేవిధంగా ఇబ్రహీంపట్నం మండలం, దండు మైలారం గ్రామానికి చెందిన మాథరి హరిప్రసాద్ (23), తీవ్రంగా గాయపడగా, మరో కార్మికుడు మేకల నవీన్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మథ కుమార్ తెలిపారు.











# అట్టుడికిన హస్తిన

**న్యూఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పిలుపునిచ్చిన తిరంగా ర్యాలీతో ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్ సెంట్రల్ పార్కు శుక్రవారం తీవ్ర ఉద్రిక్తతలకు, నిరసనలకు వేదికైంది. ర్యాలీని భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు కఠిన ఆంక్షలు విధించినా ఆందోళనకారుల ముందు అవి నిలవలేకపోయాయి. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ముందుగానే నిర్బంధించి, సెంట్రల్ పార్కును మూసివేసినా.. దాదాపు 7 వేల మంది విద్యార్థులు, విపక్షాల కార్యకర్తలు అక్కడికి చేరుకుని త్రివర్ణ పతాకాలతో ప్రదర్శన నిర్వహించారు. గత మంగళవారం జంతర్ మంతర్‌లోకి ప్రవేశించి జాతీయ జెండాతో నిరసన తెలిపిన సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీనికి వ్యతిరేకంగా సీజేపీ కన్నాట్‌ప్లేస్ సెంట్రల్ పార్కులో శుక్రవారం సాయంత్రం 'లెహ్రాదో తిరంగా' పేరిట ర్యాలీకి పిలుపునిచ్చింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచే ఆ ప్రాంతాన్ని పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. సెంట్రల్ పార్కు నిరసనలకు అనుమతించిన వేదిక కాదని, ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటూ అభిజీత్ దీప్కేకు రెండు వేర్వేరు నోటీసులు జారీ చేశారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163కింద నిషేధాజ్ఞలు విధించారు. సాయంత్రం దీప్కే కన్నాట్‌ప్లేస్‌కు బయలుదేరగానే అదుపులోకి తీసుకున్నారు. అటు మండిహౌస్ నుంచి మార్చ్ ప్రారంభించిన ఐసా అధ్యక్షురాలు నేహా బోరాను కూడా అరెస్టు చేసి గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. నాయకులను నిర్బంధించి సెంట్రల్ పార్కు గేట్లకు తాళాలు వేసినప్పటికీ, నిరసనను పోలీసులు అడ్డుకోలేకపోయారు. సెంట్రల్ పార్కు చుట్టూ ఉన్న ఇన్నర్ సర్కిల్ రోడ్డు పైకి సామాన్యులతో పాటు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ, డీవైఎఫ్ఐ తదితర వామపక్ష విద్యార్థి సంఘాలు, ఆప్ శ్రేణులు వెల్లువెత్తాయి. ఆప్ నేత గోపాల్‌రాయ్ ఆధ్వర్యంలో 200 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టారు. వామపక్ష ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, ఎ.ఎ. రహీం, సంతోష్ కుమార్ సైతం రోడ్లపైకి వచ్చారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, 'సర్'ను రద్దు చేయాలని నినదిస్తూ మార్చ్ కొనసాగించారు. సీజేపీ మీడియా ఇన్‌చార్జి విజయ్ ముల్లంగి, తదితరులు సెంట్రల్ పార్కు వద్దకు చేరుకుని జాతీయ జెండాలను ప్రదర్శించారు. కన్నాట్‌ప్లేస్‌లోని పాలికా బజార్ సమీపంలోనూ నిరసనకారులు భారీగా గుమిగూడారు. ఢిల్లీ పోలీసులతో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు మార్చ్‌ను అడ్డుకునేందుకు భారీగా రంగంలోకి దిగాయి. జన్‌పథ్, కన్నాట్‌ప్లేస్, మండిహౌస్ పరిసరాల్లో మొత్తం 150 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, సీజేపీ తిరంగా మార్చ్‌ను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంపై ఇండియా కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత దేశంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరేయకపోతే పాకిస్థాన్‌లో ఎగరేస్తామా? అని ఆప్ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రశ్నించారు. ''స్వ తంత్ర భారత్‌లో చేతిలో జాతీయ జెండా పట్టుకున్నందుకు యువతను జైల్లో పెడుతున్నారు.. ఇది అప్రకటిత ఎమర్జెన్సీ కాక మరేంటి? ప్రజాగళాన్ని నియంత్రించలేక మోదీ ప్రభుత్వం భయపడుతోంద''ని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ శ్రేణులు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో చేపట్టిన తిరంగా ర్యాలీకి అక్కడి పోలీసులు అనుమతినిచ్చారు. భారత్ లో కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిర్వహిస్తున్న ఆందోళనలకు ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీ, దర్శకురాలు మీరా నాయర్ మద్దతు ప్రకటించారు. న్యూయార్క్ నగరంలో గురువారం జరిగిన 'ఏషియన్ అమెరికన్ రైటర్స్ వర్క్‌షాపు' విందు కార్యక్రమంలో వారు మాట్లా డారు. ''భారత్‌లో ప్రస్తుతం ఏదో పెద్ద పరిణామం జరుగుతోంది.. దేశం అట్టుడుకుతోంది. ఈ పోరాటాల తో చాలా కాలం తర్వాత భారత యువత మనకు అత్యంత ఆశాజనకమైన క్షణాలను అందించింది. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ వేడుక చేసుకోవాల్సిందే'' అని సల్మాన్ రష్దీ అన్నారు. దర్శకురాలు మీరా నాయర్ స్పందిస్తూ.. తనను 'కాక్రోచ్‌ల అమ్మ'గా అభివర్ణించుకున్నారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**విజయవాడ, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారెను సమర్పించారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం వారిని అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. కనకదుర్గమ్మ ఆలయంలోని గర్భాలయంలో చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను సమర్పించగా, నారా భువనేశ్వరి అమ్మవారికి సారెను సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి దంపతుల పర్యటనకు సంబంధించి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి వారికి స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో దర్శనానికి తీసుకెళ్లారు. ప్రత్యేక పూజల అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. దర్శనం ముగిసిన అనంతరం ఆలయ పండితులు చంద్రబాబు దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికను వారికి అందించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పండితులు ముఖ్యమంత్రి దంపతులను ఆశీర్వదించారు. 0

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## యాదాద్రి భువనగిరి

## మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన కంబాలపల్లి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, సరస్వతి విద్యాలయం కరెస్పాండెంట్ తౌర్ర విష్ణు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మల్లయ్య కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆయన రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో నిరుపేద కుటుంబానికి సాయం అందించి తౌర్ర విష్ణు తమ మానవత్వాన్ని చాటుకోవడంతో పలువురు ఆయన సేవాభావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి, నాయకులు కోరే మల్లేష్, ఉగ్గె నరేష్, దిగోజు రమేష్ చారి, తౌండల అనిల్, గట్టు రాజు, కోరే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమృతుల్య బెల్లం చాయ్ షాప్' ప్రారంభోత్సవం



**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి శివ నూతనంగా ఏర్పాటు చేసిన "అమృతుల్య బెల్లం చాయ్ షాప్" ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం అత్యంత ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, పిఏసిఎస్ సీఈఓ యాస కిరణ్ రెడ్డి హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవంలో శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తౌండల అనిల్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు నోముల రజిత యాదగిరి, రాగటి మత్స్యగిరి, బూడిద శేఖర్, గట్టు విశాల్ తో పాటు లోడి నర్సయ్య, నంగునూరి బ్రహ్మచారి పాల్గొన్నారు.

## దుర్గామాత పూజల్లో పాల్గొన్న మార్కెట్ డైరెక్టర్



**ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక శోభ నడుమ వైభవంగా సాగుతున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడిగె నరసింహ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన చండీ యాగాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. లోక కల్యాణం, గ్రామాభివృద్ధి, మరియు రైతాంగం సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ చండీయాగం నిర్వహించినట్లు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## సరస్వతి దేవి గా దర్శనమిచ్చిన దుర్గమ్మ

**మోత్కూరు, అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మున్సిపాలిటీలో హనుమాన్ వాడలోని స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలల్లో భాగంగా శుక్రవారం 6వ, రోజు సరస్వతిదేవిగా దుర్గమ్మ అవతరించింది.ఈ దుర్గామాత ఉత్సవాలలో లక్ష్మణామూర్తి శర్మ ఆధ్వర్యంలో భక్తులు, భవాని స్వాములు కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు పోచం కన్నయ్య జంపాల సాయికుమార్ చిలకమర్రి రాకేష్ చిప్పలపల్లి సాకేత్ బండారి వరుణ్ కుమార్ బుర్ర రోహిత్ బిల్ల సాత్విక్ రెడ్డి పోచం మధుమిత, భక్తులు జంపాల యోగానందం అన్నెపు వెంకన్న పోచం భాస్కర్ జల్ది సోమయ్య బంధారపు సతీష్ బందారపు చంద్రశేఖర్ ఆర్ బాయమ్మ పోచం లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ నమోదును విస్తృతంగా చేయించాలి

**ఎమ్మెల్యే సామేల్ మోత్కూరు, అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య):**



నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ఓటర్ నమోదుకు మండల వ్యాప్తంగా ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా ప్రతి కార్యకర్త విస్తృతంగా ప్రచా రం చేసి నమోదు చేయించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూరులో పట్టు భద్రుల ఎమ్మెల్సీ ఉచిత ఓటర్ నమోదు ( హెల్ప్ డెస్క్) ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో 30 వేల మంది ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉన్నారని ఇప్పటికీ 7వేల మందికి మాత్రమే ఓటు హక్కు దరఖాస్తుకు చేసుకున్నారని పేర్కొన్నారు.సర్వోత్తమ్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గ చెందిన బిడ్డనేనని ఈ ప్రాంత బిడ్డ అయినందున ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ఛాలెంజ్ గా తీసుకొని గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. మోత్కూరు మున్సిపాలిటీకి 100 మండలానికి 70 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైయ్యాయని తెలిపారు. రేకుల షెడ్డు,గుడిసెలలో నివసించే పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బద్దం నాగార్జున్ రెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గద్దం స్వప్న సోమనర్సయ్య, గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, డిసిసి కార్యదర్శి కూరెళ్ళ శ్రీరాములు,జిల్లా కాంగ్రె స్ పార్టీ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,పట్టణ, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ,నోముల రమేష్ నేత,గనగాని నర్సింహ్మా సుంకిశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి

### రాష్ట్రస్థాయి అండర్–19 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి టౌన్, అక్టోబర్ 16 వార్త వేదిక సూర్య**



విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, జట్టుగా పని చేసే స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ స్కూల్‌లో నిర్వహించిన 70వ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్–19 ఫుట్ బాల్ టోర్నమెంట్–సెలక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రీడా ప్రతిజ్ఞ చేశారు. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి పది జిల్లాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల–వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, బాబురావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు మంగ ప్రవీణ్, ఏడుమేకల మహేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టోర్నమెంట్ నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

### తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతిరూపం బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి టౌన్ అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా జరుపుకుంటూ, మన గొప్ప సంస్కృతిని భావితరాలకు అందించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, ప్రకృతి ప్రేమ, మహిళల ఐక్యతను చాటి చెప్పే బతుకమ్మ పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. బతుకమ్మ సంబరాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సా హంగా పాల్గొన్నారు. పండుగ వాతావరణంతో కళాశాల మైదానం సంద డిగా మారింది. మున్సి పల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి–రవికుమార్, జిల్లా గ్రంథాల య చైర్మ న్ అవేస్ చిస్తి, మున్సిపల్ వైస్ చైర్‌ప ర్సన్ పోతంశెట్టి మంజుల–వెంకటేశ్వ ర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు, పట్టణ కౌన్సి లర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# వాకర్స్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కుంభం చొరవ

### జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్.. మౌలిక వసతుల కల్పనకు అధికారులకు ఆదేశాలు

**భువనగిరి టౌన్ అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య)**



భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్‌కు వచ్చే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం మైదానంలో నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, వాకర్స్‌తో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మైదానంలో ప్రహరీ గోడ నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు, విద్యుద్దీపాల సౌకర్యం, వాకర్స్ ట్రాక్ అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం, వాహనాల పార్కింగ్ సదుపాయాల కల్పన తదితర అంశాలపై వాకర్స్ చేసిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైదానాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకునే అవకాశం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అల్పాహారం చేస్తూ పట్టణంలోని పలు స్థానిక అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం అబ్జర్వర్ ప్రమోద్ కుమార్ . జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్.మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి–రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల–వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వాతావరణ మార్పులకు

# అనుగుణంగా సాగు తీరు మారాలి

**మోత్కూరు, అక్టోబర్ 14 ( వార్త వేదిక సూర్య):**

వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక కొత్త ఆలోచన అవసరం. ఒకే పంటపై ఆధారపడకుండా వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. నీటిని బట్టి పంట _ నేలను బట్టి రకం. దిగుబడి కంటే రైతుకు మిగిలే నికర ఆదాయమే కీలకం. శాస్త్రీయ సాగుతో పెట్టుబడి తగ్గించుకొని లాభాల బాట వైపు మళ్ళించుకోవాలి. వాతావరణ పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. ఒకప్పుడు సీజన్ ప్రారంభం కాగానే ఏ పంట చేయాలనా నిర్ణయం తీసుకునే రైతు ప్రస్తుతం వర్షపాతం, ఉష్ణోగ్రతలు, నీటి లభ్యత నేల స్వభావం తాగు వ్యయం, మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణంలోకి తీసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎల్. ని ఓ. ప్రభావంగా వర్షాలు ఆలస్యం కావడం సుదీర్ఘంగా పొడి పరిస్థితులు నెలకొనడం ఒక్కసారిగా భారీ వర్షాలు కురవడం, ఉష్ణోగ్రతలు పెరగడం వంటి పరిణామాలు పంటల దిగుబడి పై ప్రభావితం చూపుతున్నాయి. మరోవైపు విత్తనాలు ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు పెరుగుతుండటంతో సాగు పెట్టుబడి భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో ఏ పంట వేయాలి. ..? అనే ప్రశ్న కంటే ఏ పంట వేస్తే తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం వస్తుంది. అనేది రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని చూసి పంటను ఎంచుకోవాలి. తెలుగు రాష్ట్రాలలో అన్ని ప్రాంతాలలో సాగు పరిస్థితులు ఒకేలా ఉండవు. కాల్వలు, చెరువులు, బోర్లు వంటి నీటి వసతి ఉన్న ప్రాంతాలలో ఒక రకమైన పంటలు సాగుచేయవచ్చు. వర్షాధార,నీటి కొరత ప్రాంతాలలో మాత్రం తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి.నీటి లభ్యత తక్కువగా ఉన్న చోట అధిక నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం సాగు ప్రమాదాన్ని పెంచుతోంది. అందుకే ముందుగా పంటలను నిర్ణయించుకోవాలి. నీటి బట్టి పంట, సాగు పద్ధతి రైతు ప్రణాళికలో భాగం కావాలి. పప్పు ధాన్యాలకు ప్రాధాన్యం. వర్షా బావ ప్రాంతాలలో కంది,పెసర, మినుము, అలసంద వంటి పప్పు ధాన్యాలను ప్రాంతీయ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయవచ్చు. తక్కువ నీటి పరిస్థితులలో కంది వంటి పంటలు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయి. రైతు.చూపు చిరుధాన్యాల వైపు మళ్లించాలి. రాగి, జొన్న, సజ్జ, కొర్ర సాగువంటి చిరుధాన్యాలు తక్కువ నేటి పరిస్థితులలో సాగుకు అనుకూలంగా ఉండటంతో పాటు వినియోదారులలోనూ వీటి పట్ల ఆసక్తి పెరుగుతోంది. అయితే మార్కెట్ ను పరిగణంలోకి తీసుకోకుండా పెద్ద ఎత్తున చిరుధాన్యాలు సాగు చేయడం సరికాదు. స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ప్రాసెసింగ్ యూనిట్లు మార్కెట్ డిమాండ్ ఉన్నాయా అనే విషయాలను ముందుగానే తెలుసుకోవాలి. పంట పండించడం ఎంత ముఖ్యమో పండించిన పంట మార్కెట్ కల్పించుకోవడం అంతే ముఖ్యమైనదిగా చూసుకోవాలి. వరి సాగులోనూ మార్పులు అవసరం. వరి సాగును పూర్తిగా తగ్గించాల్సిన అవసరం లేదు. నీటి వసతి ఉన్న ప్రాంతాలను వరి సాగు కొనసాగించవచ్చు. అయితే నీటి కొరత ఉన్న ప్రాంతాల ప్రత్యామాయ పంటలను పరిశీలించాలి. వరి సాగు చేసే ప్రాంతాల్లోనూ నీటి పొదుపు పరిస్థితులను అవలంబిల్సిన అవసరం ఉంది. మీరు ఉన్నచోట వరి _ నీరు పరిమితంగా ఉన్నచోట ప్రత్యామాయ పంట వైపు అనే ఆలోచన వైపు రైతులు కదలాలి. ఉద్యాన పంటలలో.అవకాశాలు.. మామిడి,బత్తాయి,దానిమ్మ, మిరప, కూరగాయలు వంటి ఉద్యాన పంటలకు మంచి అవకాశాలున్నాయి. అయితే వీటిలో ప్రారంభ పెట్టుబడి, నీటి అవసరం, నిర్వహణ వ్యయం మార్కెట్ ధరల హెచ్చుతగ్గులను ముందుగానే అంచనా వేసి, పంటలను సురక్షితంగా కాపాడుకోవాలి.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**అడ్డగూడూర్, అక్టోబర్ 16(వార్త వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం చిర్ర గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చిత్తలూరి సోమనారాయణ, జిపిఓ సాయికిరణ్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ సరుకులను మరింత సులభంగా అందించే విధంగా ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అమలు చేసిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీల లింగమల్లు, రేషన్ డీలర్ వల్లందాస్ సైదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుంభం గోపాల్, కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ బండి నరేష్, నాయకులు కూటి కంటి. రమేష్, చిత్తలూరి కృష్ణ, చిత్తలూరి శంభులింగం, పల్రేపాటి ఐలయ్య, పల్రేపాటి నర్సయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
PRGI NO: TGTEL/25/A0305
సంపుటి: 2
సంచిక: 147
శనివారం
17 అక్టోబర్, 2026

# జిల్లా భూ సమస్యలపై ప్రత్యక్ష కార్యాచరణ

**నవంబర్ డిసెంబర్ నెలలో క్షేత్రస్థాయి ఉద్యమాలు**
**-భూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలి**
**ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,**




జిల్లా కార్యదర్శి భువనగిరి టౌన్ అక్టోబర్ 16 వార్తా వేదిక సూర్య

జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన సుందరయ్య భవనంలో భూ సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అనేక మండలాల్లో భూ సమస్యలు ఉన్నాయని దీనితో పేద రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు అన్నారు. జిల్లాలో కబ్జాలో ఉన్న పేదలకు పట్టా సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం ఏళ్ల తరబడి సర్టిఫికెట్స్ ఉన్న భూ పంపిణీ చేయకపోవడం లాంటి సమస్యలు అనేకం ఉన్నాయని చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని, భువనగిరి పట్టణ కేంద్రంలో పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి భూ పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరుతో బలవంతపు భూసేకరణను చేయాలని ఇప్పటికే అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసిందని దానికి అధికారులు సిద్ధమవుతున్నారని వారన్నారు. ఇది చేస్తే ప్రజాగ్రహానికి ప్రభుత్వం అధికారులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు. బసవపురం ప్రాజెక్టులో ముంపుకు గురైన అసైన్డ్ భూములకు ఇప్పటివరకు నష్టపరిహారం ఇప్పించడంలో స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందన కూడా లేదని అన్నారు. మోట కొండూరు మండలం మాటూరు గ్రామంలో 65 మంది దళితులు సేద్యం చేసుకుంటున్నా భూమికి పాస్ బుక్కులు ఇవ్వడం లేదని గౌరెల్లి భద్రాచలం రోడ్డు నిర్వాసితులకు అరకుర నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు. నిషేధిత జాబితాలో ఇండ్లు వ్యవసాయ భూములు ఉన్న తొలగించే చర్యలు చేపట్టలేదని వక్ఫ్ భూములు అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ ఇన్స్పెక్టర్ను నియమించడంలో 10 ఏళ్లు ప్రభుత్వం తాత్సరం చేస్తుందని వారన్నారు. పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామంలో పేదలు గుడిసెలు వేసుకుంటే తొలగించారని గుండాల మండలం మరిపడగా గ్రామంలో 30 ఏళ్ల క్రితం పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి పేదలకు భూస్వాదినం చేయడం లేదని వారు అన్నారు ఈ విధంగా జిల్లాలో అనేక గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న స్థానిక శాసనసభ్యులు జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని దీనిపై అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలు చేసి నవంబర్ మాసంలో తహసిల్దార్ ఆర్డీవో జిల్లా కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని సదస్సు తీర్మానించింది అని వారన్నారు. వీరితోపాటు సదస్సులో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం దాసరి పండు జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఎంఏ ఇక్బాల్ గంగాదేవి సైదులు గడ్డం వెంకటేష్ జిల్లా మండల నాయకత్వం రైతులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి

## కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులను నియామకం



మోత్కూరు, అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య):

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 12 వార్డులకు గాను ఇటీవల 9 వార్డుల అధ్యక్షులను ఎమ్మెల్యే నియమించారు.శుక్రవారం 1,8,11 వార్డు అధ్యక్షులుగా కల్లెం నర్సయ్య గౌడ్, అభి శెట్టి నాగరాజు యాదవ్, అన్నెపు మల్లేష్ లను నియమిస్తూ ఉత్తరం జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వస్తా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు బద్దం నాగార్జున రెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి కళ్యాణి చక్రవర్తి, గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, 8వ, వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు ఎడ్ల శ్రీను,అవిశెట్టి రాజాలు, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ అధికారి కార్యాలయం వద్ద**

## నిరసన కార్యక్రమం



వలిగొండ అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య )

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన 24 గంటలకు విద్యుత్తును అందించాలని, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని, రైతుల పంట పొట్ట దశలో ఉన్న సమయంలో సమయపాలన లేకుండా విద్యుత్తు రావడం పోవడం జరుగుతుందని ఈ విద్యుత్ కోతలను నివారించాలని సంబంధిత కార్యాలయ సిబ్బందికి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బంధారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మంద నరసింహ, రాములు, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల పెద్దమచ్చగిరి, ఆనందు, పద్మా రెడ్డి, అనిల్, మండల పదాధికారులు రంజిత్ రెడ్డి, నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, వెంకటేశం, యువ మోర్చా మండల అధ్యక్షుడు మైసొల్ల చిన్న మచ్చగిరి, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు జంగయ్య, మురళి, రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధ్యానం తోనే ప్రశాంతత

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య)



ధ్యానం తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో రమాదేవి ఫంక్షన్ హాల్ పక్కన ది పోచంపల్లి స్పిరిచువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భూదాత మెరుగు గోపాల్ చైతన్య లత యాదవ్ తో కలసి నూతన పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణానికి భూమి పూజ ఆయన చేశారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ధ్యానానికి సమయం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ , పిరమిడ్ నిర్వాహకులు పూల లత నరసింహ , మాజీ ఇన్చార్జ్ సర్పంచ్ గడ్డం వెంకటేష్, పట్టణ మండల అధ్యక్షులు వంగూరి పాండు, ఉప్పునూతల వెంకటేష్ , చేనేత సంఘ అధ్యక్షులు భారత లవ కుమార్ , నాయకులు శెట్టి శ్రీనివాస్ , నోముల గణేష్,సార బాలయ్య , భువనగిరి వివేక, విడం చక్రపాణి, పూల రాజేశ్వరి, మాస్టర్ పూల లక్ష్మి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

**రజక కమ్యూనిటీ హాల్ భవనంగా**

## మార్చాలని ఎమ్మెల్యేకు వినతి



మోత్కూరు, అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య) :

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రజక కులస్తులకు దోబీఘాట్ భవనాన్ని నిర్మాణం చేపట్టారని, ఈ భవనాన్ని రజక కమ్యూనిటీ హాల్ భవనంగా మార్చాలని రజక వృత్తిదారుల సహకార సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూరుకు వచ్చిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఈ దోబీ ఘాట్ పనులు 80 శాతం పూర్తయ్యాయని, మిగతా అసంపూర్తి పనులు పూర్తి చేయుటకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సహకార సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కూసంపల్లి యాకయ్య, కూసంపల్లి సోమ నర్సయ్య,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మయ్య, కోశాధికారి జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి మైసయ్య, నాయకులు కె.ఉపేందర్ బి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**మాషా అల్లా చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ 30వ వార్డు కౌన్సిలర్ ఎండీ లయిక్ అహ్మద్**



భువనగిరి టౌన్ అక్టోబర్ 16 వార్త వేదిక సూర్య

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని భువనగిరి పట్టణం 30వ వార్డు కౌన్సిలర్ ఎండీ లయిక్ అహ్మద్ అన్నారు. భువనగిరి పట్టణంలోని 30వ వార్డు పహాడీనగర్‌లో యువకుడు ఎండీ అఫ్జల్ ఏర్పాటు చేసిన మాషా అల్లా చికెన్ సెంటర్‌ను శుక్రవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎండీ లయిక్ అహ్మద్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకుని సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయమన్నారు. పట్టుదల, కృషితో వ్యాపారంలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత స్వయం ఉపాధి ద్వారా తమకు తాము ఉపాధి కల్పించుకోవడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన అఫ్జల్‌కు శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం షాప్ యజమాని ఎండీ అఫ్జల్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 31వ, 32వ వార్డుల కౌన్సిలర్లు సుమయ్య తబస్సుమ్, బర్రె సంఘవి కరుణాకర్, నాయకులు ఎండీ మునీర్, ఇబ్రహీం, ఖదీర్, ముజమ్మిల్, మాజహర్, మూష్తాక్, జహీర్‌తో పాటు వార్డు ప్రజలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

**రెండవసారి పిహెచ్డి పట్టా సాధించిన**

## డాక్టర్ పి.శ్రీనివాసులు



అడ్డగూడూర్, అక్టోబర్ 16(వార్తా వేదిక సూర్య)

విద్యా ప్రస్థానంలో మరో మైలురాయిని అధిగమించారు. బాసర ఆర్జీ యూకేటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు.... గవర్నర్ చేతుల మీదుగా పట్టా స్వీకరణ. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం డి రేపాక గ్రామానికి చెందిన డాక్టర్ పి. శ్రీనివాసులు గణిత శాస్త్రంలో రెండో పీహెచ్డీ పట్టా సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. ప్రస్తుతం రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్(ఆర్జీ యూకేటి), బాసరలో గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అదనపు చీఫ్ వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. వారం రోజుల క్రితం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నిర్వహించిన స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా రెండో పీహెచ్డీ పట్టాను అందుకున్నారు. వివిధ గణిత సమస్యలను ఆయన అధ్యయనం చేశారు.

## దత్తప్పగూడెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



మోత్కూరు, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):

మండలంలోని దత్తప్పగూడెం గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆ గ్రామ సర్పంచ్ గుండు యాదగిరి అన్నారు.ఎల్ ని ఓ ప్రభావంతో తమ గ్రామంలో ఎదుర్కొంటున్న ముందు చూపుతో దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దటి దృష్ట్యా ఈ విషయాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే తమ సొంత నిధులు కేటాయించారని సర్పంచ్ తెలిపారు.ఈ నిధులతో శుక్రవారం ఆ గ్రామ పరిధిలోని 7వ,వార్డులో బోరులో వేయించానని,తాము అడిగిన వెంటనే ఎమ్మెల్యే నిధులు కేటాయించడం పట్ల సర్పంచ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇటికాల ఎల్లమ్మ, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ఘనంగా ప్రత్యేక పూజలు

**చండీహోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



భువనగిరి టౌన్ అక్టోబర్ 16 వార్తా వేదిక సూర్య

యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో చండీహోమం నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ చండీహోమం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమంలో అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.ఎలినినో పోయి సమృద్ధిగా వర్షాలు కురిసి కాలం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత నిండిన ఈ కార్యక్రమం భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు భక్తులు పాల్గొన్నారు

## నాగేష్ పార్థివ దేహానికి నివాళులు

అడ్డగూడూర్, అక్టోబర్ 16(వార్తా వేదిక సూర్య)



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం కోటమర్తి గ్రామానికి చెందిన వీఆర్ఏ వారసుడు రెంటాల నాగేష్ అకాల మరణం పట్ల జిపిఓ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ దాసరి వీరన్న ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. నాయకులు మేకల యాదగిరి, కృష్ణ, సురేందర్, నరేష్, యాదగిరి, ఆంజనేయులు, బాలస్వామి, స్వామి, సైదులు, బుంగ శరన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండలో బతుకమ్మ సంబరాలు



వలిగొండ అక్టోబర్ 16 ( వార్తా వేదిక సూర్య )

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వేణు మాధవి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ అనురాధ హెచ్ఈఓ సుదర్శన్ ఎల్ డి కంప్యూటర్ స్వామి ఫార్మసిస్ట్ సునీత స్టాఫ్ నర్స్ అనిత ల్యాబ్ టెక్నీషియన్ కొండలరావు ఆరోగ్య కార్యకర్తలు జి. సత్తయ్య ఆర్. సంధ్యారాణి ఎ. సాలమ్మ జే. వినోద వంశీ, సుశీల ఆశా కార్యకర్తలు కృష్ణవేణి, నీరజ, రమ, బోడ కవిత, సౌజన్య, పావని, సూర్య కాంతం, మారగోని సంతోష, రేష్మ, అరుణ, లక్షి , జ్యోతి, కవిత, సుజాత, యాదమ్మ, ఎలిమినేటి సంతోష, తదితరులు పాల్గొన్నారు.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## యాదాద్రి భువనగిరి

# పాడి రైతుల సంక్షేమమే మదర్ డైరీ లక్ష్యం

## దసరా సందర్భంగా కొల్లూరులో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

**ఆలేరు, అక్టోబర్ 16(వార్త వేదిక సూర్య):**

పాడి రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా నల్లగొండ–రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్ ఆధ్వర్యంలోని మదర్ డైరీ ముందుకు సాగుతోందని కొల్లూరు పాల సంఘం చైర్మన్ ఐలి కృష్ణ గౌడ్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని కొల్లూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులకు బోనస్ అందజేసి, పాడి రంగంలో వారి కృషిని అభినందించారు.

### పాడి రైతులకు ఆర్థిక చేయూత

ఈ సందర్భంగా ఐలి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. పాడి రైతుల సంక్షేమం కోసం మదర్ డైరీ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. రైతులకు పశువుల దాణాను సబ్సిడీపై అందిస్తున్నామని, గతంతో పోలిస్తే పాల ధరలను కూడా పెంచినట్లు పేర్కొన్నారు. పాడి రైతులకు ఆర్థికంగా చేయూతనందిస్తూ, పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రైతులు నాణ్యమైన పాలను ఉత్పత్తి చేస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించేందుకు మదర్ డైరీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో జాతీయ పాడి అభివృద్ధి మండలి (ఎన్‌డీడీబీ) సహకారంతో పాడి రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పశుపోషణ ఖర్చులను తగ్గించడం, పాల ఉత్పత్తిని పెంచడం, రైతులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.



దసరా పండుగ వేళ బోనస్ పంపిణీ చేయడం రైతులకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు వారిలో ఆనందాన్ని నింపిందని పేర్కొన్నారు. పాల సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న రైతులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగామ సుధాశ్రీ పాల్ రెడ్డి, పాల కేంద్రం మేనేజర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, మాజీ పాల సంఘం చైర్మన్ పిల్లమరి శంకరయ్య, సంఘం డైరెక్టర్లు అర్చన, బిక్షపతి, కమలమ్మ, గాజుల కొమరమ్మ, గంగదారి రామకృష్ణ, శ్రీకాంత్, మధు, గ్రామ పెద్దలు, పలువురు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బొమ్మలరామారం అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య)**

బొమ్మలరామారం మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం తో పాటు ఎంపీడీవో కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటపాటలతో మహిళలు అధికారులు ఉల్లాసంగా ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, తాసిల్దారు రాధ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొండం వెంకట్ రెడ్డి, ఎంపీడీవో శ్యామల, ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వైస్ రాజేష్, మండల వైద్యాధికారి సుమలత, వెటర్నరీ డాక్టర్ సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, సి హెచ్ ఓ మురళీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మల్లేశం, మహిళా కాంగ్రెస్ నాయకురాలు యంజాల కళ, తిరుమణి కవిత, ధనావత్ సునీత, పడమటి పావని, భవాని, పద్మ, స్వప్న, రజిత, గౌతమి పాల్గొన్నారు.

## నూతన వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు హామీ

**మోటకొండూరు, అక్టోబర్ 16(వార్త వేధిక సూర్య ):**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని గిరిబోయినగూడెం గ్రామంలో ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. గ్రామంలో నూతన వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు కోరగానే ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు గ్రామంలో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తక్షణమే పనులు ప్రారంభించి, రాబోయే దసరా పండుగ నాటికి ప్రజలందరికీ సురక్షితమైన మంచినీరు అందించాలని అధికారులకు, నిర్వాహకులకు ఆయన హామీ ఇచ్చారు. ప్రజల తాగునీటి కష్టాలను తొలగించడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిబోయినగూడెం గ్రామ సర్పంచ్ రంగు సిందూజా కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం మోహన్ రెడ్డి, పచ్చిమట్ల మదర్ గౌడ్, వంగపల్లి PACS చైర్మన్ నెమ్మని సుబ్రహ్మణ్యం, ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా నాయకులు క్యాసాగళ్ల చందు, ఆత్మకూరు మాజీ ఎంపీపీ వీసం వెంకటేశ్వర్లు, తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోటకొండూరులో ఘనంగా చండి హోమం..

### పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి



**మోటకొండూరు, అక్టోబర్ 16(వార్త వేధిక సూర్య :**

దేవి నవరాత్రుల వేడుకలను పురస్కరించుకుని మోటకొండూరు మండల కేంద్రంలోని హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో చండి హోమ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, చండి హోమంలో పాల్గొని భక్తితో నైవేద్యాలు సమర్పించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామంలోని ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వరి వంగడాలతో అధిక దిగుబడులు సాధించాలి

- రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు..
- విజయవంతమైన రైతుకు సన్మానం



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

రైతుల సంక్షేమం, వ్యవసాయంలో అధిక దిగుబడుల సాధనే లక్ష్యంగా హుస్నాబాద్‌లోని 14వ వార్డులో కౌన్సిలర్ తుమ్మేటి పాండు యాదవ్ ఆధ్వర్యంలో వ్యవసాయ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో నేరుగా మాట్లాడి, సాగులో ఎదురవుతున్న సమస్యలను, ముఖ్యంగా నీటి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన దిగుబడులు సాధించేందుకు పలు సూచనలు అందించారు.

### కొత్త వరి వంగడాలపై అవగాహన

రాశి రత్న 3350, 3441 వంటి కొత్త వరి వంగడాల సాగు విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈ వంగడాలను సాగు చేస్తే సుమారు 110 నుంచి 120 రోజుల్లో పంట చేతికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నారు పోసే విధానం, నాట్లు వేయాల్సిన సమయం, మొక్కల పెరుగుదల, అధిక దిగుబడుల కోసం పాటించాల్సిన మెరుగైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.

### రెండు పంటల్లోనూ మంచి దిగుబడులు

14వ వార్డుకు చెందిన రైతు రాంపల్లి అంజయ్య కొత్త రకం వరి వంగడాలను సాగు చేసి రెండు పంటల్లోనూ మంచి దిగుబడులు సాధించారు. నారు పోసిన 25 రోజుల తర్వాత నాట్లు వేయడం, మొక్కలకు ఎక్కువ పిలకలు రావడం, మొక్కలు బలంగా పెరగడం వంటి తన సాగు అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. ఈ సమావేశంలో సుమారు 60 మంది రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు విలువైన సూచనలు అందించారు.

### విజయవంతమైన రైతుకు సన్మానం

వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచిన రాంపల్లి అంజయ్యను కౌన్సిలర్ తుమ్మేటి పాండు యాదవ్ శాలువాతో సత్కరించారు. సమావేశానికి హాజరైన రైతులకు టిఫిన్ బాక్సులు అందజేశారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం, వ్యవసాయంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. రైతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత తోడ్పడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కె. శ్రీకాంత్, కె. కృష్ణ, గణేష్, శ్రీశైలం, రాంపల్లి అంజయ్య, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. రాశి రత్న సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, కృష్ణ కూడా పాల్గొన్నారు.

## షూ వేసుకొని బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే

### వివాదాస్పదంగా మారిన సంబరాలు!



**భువనగిరి టౌన్ అక్టోబర్ 16 9వార్త వేదిక సూర్య)**

మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఘటన.. సంప్రదాయాల పట్ల గౌరవం ఏదంటూ సోషల్ మీడియాలో చర్చకు దారితీసే అవకాశం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు వివాదాస్పదంగా మారాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే షూ వేసుకొని బతుకమ్మ ఆడటం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యత ఉంది. ఇలాంటి సంప్రదాయ వేడుకల్లో పాల్గొనే సమయంలో సంప్రదాయాలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోనే ఇలాంటి దృశ్యం కనిపించడంతో నిర్వాహకుల తీరుపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే బతుకమ్మ పండుగ పవిత్రతను, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనే స్థానికుల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## నూతన కార్యవర్గంకి ఎమ్మెల్యే అభినందనలు

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు



**చౌటుప్పల్ అక్టోబర్ 16 వార్తావేదిక సూర్య**

చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన మున్సిపాలిటీ కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీలు, ఇప్ప వెంకటేష్, ఎర్రగోని లింగస్వామి,ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు, బండమీది మల్లేష్,సయ్యద్ వాయుద్దీన్, చెరుకు లింగస్వామి వర్కాల వెంకట్ కుమార్, సెక్రెటరీలు గుండెబోయిన మనిత ఐలయ్య యాదవ్, ఓసు శ్రీజా రాజు, మమ్మద్ ఫిరోజ్, మట్టుపల్లి యాదగిరి, మాదాని గోపాల్, బత్తుల రాజు, జక్కర్తి సుధా, పేరుపల్లి సుమతి, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం, మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

## జ్ఞాన సరస్వతి అవతారంలో దుర్గాదేవి



**చౌటుప్పల్ అక్టోబర్ 16 వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కొండూరులో ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం పూల నక్షత్రం జ్ఞాన సరస్వతి అవతారంలో దుర్గాదేవి పూజలు నిర్వహించారు. దేవాలయంలో భావన ఋషి కళానికేతన్ మరియు మాతృమండలి సభ్యులు సంయుక్తంగా శ్రీ లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం మరియు భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతల తిరుమలరెడ్డి కరుణ దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, వర్కాల రవి గౌడ్, ఆవుల యేసు యాదవ్, దాడి యశ్వంత్ రెడ్డి, గుగులోతు అరుణ శంకర్ నాయక్, దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మరియు భజన కార్యక్రమం నిర్వహించిన శ్రీ భావన ఋషి కళానికేతన్ భజన మండలి సభ్యులు బడుగు బాలరాజు, పోలోజు రాజు చారి, గోశిక బాలకృష్ణ, పోలోజు వెంకటాచారి, సీత తిరుమలేష్బ దుగు సావిత్రమ్మ, తడకసు రేఖ, కోణం వినోద, సూరపల్లి లలిత, కొసనం రామిరెడ్డి అనురాధ దంపతులు, ఉప్పల దీపిక, నిమ్మల అండాలు, మామిడి వెంకటమ్మ, బొబ్బిళ్ళ సామ్రాట్, మార సంగమేశ్వర్, కందగట్ల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణ

**బీబీనగర్ మండల్ అక్టోబర్ 16(వార్త వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల్ కొండమడుగు గ్రామంలో శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ 17వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వగా ప్రత్యేక కుంకుమార్చన నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామంలోని మహిళలు సరస్వతి దేవి అక్షరాభ్యాసం చిన్న పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని పూజారి పంతులు సురేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు ;నిర్వహిస్తూ ప్రత్యేక పూజలు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు దుర్గామాత ఉత్సవ కమిటీ శివగల నరేష్ మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్ జల్లి అంజయ్య మాజీ వార్డ్ మెంబర్ దేశం శ్రీకాంత్ గౌడ్, రవి బత్తుల శ్రీనివాస్ గౌడ్ హరి శంకర్ గౌడ్ ఎరుకల రవి పంజాల అశోక్ గౌడ్ ఎరుకలి వెంకటేష్ గౌడ్ చంద్ర గాని నరేష్ గౌడ్ సంకూరి అనిల్ చంద్ర గాని ప్రకాష్ గౌడ్ అనిల్ బొట్టు భాను గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

### పూల పండుగలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, పోలీస్ కుటుంబాలు

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన మహిళా సిబ్బంది తమ పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సందడి చేశారు.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



- రైతులకు ఆందోళన, ధాన్యం నిల్వలకు సవాల్!
- 2027లో వేడి తీవ్రత పెరిగే అవకాశం
- వ్యవసాయం, ఆహార భద్రతపై అప్రమత్తత అవసరం
- వాతావరణ మార్పులతో పంటల దిగుబడులపై ప్రభావం పడే అవకాశం
- ధాన్యం నిల్వల్లో తేమ, బూజు, పురుగుల నివారణ కీలకం

# ఎల్‌నినో ఎఫెక్ట్



**ఆలేరు, అక్టోబర్ 16(వార్త వేదిక సూర్య):**

ప్రపంచ వాతావరణాన్ని ప్రభావితం చేసే ఎల్‌నినో పరిస్థితులు మరోసారి ఆందోళన కలిగిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరగడం వల్ల ఏర్పడే ఎల్‌నినో ప్రభావం భారతదేశ రుతుపవనాలపై పడే అవకాశం ఉంది. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం 2026 అక్టోబర్–డిసెంబర్ కాలంలో ఎల్‌నినో మరింత బలపడే అవకాశం ఉండటంతో వ్యవసాయం, నీటి లభ్యత, పంటల ఉత్పత్తి, ఆహార ధాన్యాల సరఫరాపై ప్రత్యేక దృష్టి అవసరమవుతోంది. అయితే దీని ప్రభావం అన్ని ప్రాంతాల్లో ఒకే విధంగా ఉండదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఎల్‌నినో అంటే ఏమిటి?

సాధారణంగా పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు భూమధ్యరేఖ ప్రాంతాల్లో సముద్ర ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కే వాతావరణ దృగ్విషయాన్ని ఎల్‌నినో అంటారు. ఈ మార్పుల కారణంగా గాలుల దిశ, వాతావరణ ప్రసరణ, వర్షపాతం సరళిలో మార్పులు సంభవించవచ్చు. భారతదేశంలో ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడినప్పుడు నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం సాధారణంగా ఎక్కువగా ఉంటుంది. అయితే ప్రతి ఎల్‌నినో సంవత్సరంలోనూ కరువు ఏర్పడుతుందని చెప్పలేం. సముద్ర ఉష్ణోగ్రతలతో పాటు ఇతర వాతావరణ పరిస్థితులు కూడా వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి.

## 2026–27లో వాతావరణంపై ఎలాంటి ప్రభావం?

2026 నైరుతి రుతుపవనాల సీజన్ దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతంతో ముగిసింది. అక్టోబర్ 15న భారత వాతావరణ శాఖ నైరుతి రుతుపవనాలు దేశం నుంచి పూర్తిగా నిష్క్రమించినట్లు ప్రకటించింది. మరోవైపు, ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో దక్షిణ భారత దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అంటే ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని కొట్టిపారేయలేం. 2027 వేసవిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం, నీటి వనరులపై ఒత్తిడి పెరగడం వంటి అంశాలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే తెలంగాణలో వర్షపాతం, ఉష్ణోగ్రతలు ఎలా ఉంటాయనేది భారత వాతావరణ శాఖ తాజా ప్రాంతీయ అంచనాల ఆధారంగానే నిర్ధారించాలి.

## తెలంగాణ వ్యవసాయంపై ప్రభావం ఎలా ఉంటుంది?

తెలంగాణలో వ్యవసాయం వర్షాలు, సాగునీటి లభ్యతపై గణనీయంగా ఆధారపడి ఉంటుంది. వర్షాలు తగ్గడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిస్థితులు ఏర్పడితే వరి, పత్తి, మొక్కజొన్న, పప్పుధాన్యాల సాగుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా నీటి లభ్యత తగ్గితే పంటల ఎదుగుదల, దిగుబడులు దెబ్బతినవచ్చు. సాగు ఖర్చులు పెరగడం, పంటలకు అవసరమైన నీటిని సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. పంటల దిగుబడులపై ప్రభావం ప్రాంతాలవారీగా, పంట రకాలు, నేల స్వభావం, నీటిపారుదల సదుపాయాలు, సాగు సమయం ఆధారంగా మారుతుంది. అందువల్ల రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక, నీటి వినియోగం, ప్రత్యామ్నాయ సాగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి.

## ధాన్యం నిల్వలకు ముప్పు.. అప్రమత్తతే రక్షణ

పంట దిగుబడులతో పాటు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. వర్షపు నీరు, అధిక తేమ, గోదాముల్లో గాలి ప్రసరణ లోపించడం వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతినవచ్చు. బూజు, పురుగులు, ఎలుకల కారణంగా నిల్వల్లో నష్టం జరిగే అవకాశం ఉంది. అందువల్ల రైతులు, వ్యాపారులు, గోదాముల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

## ధాన్యం నిల్వలో పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:

– ధాన్యాన్ని నిల్వ చేసే ముందు తగినంతగా ఆరబెట్టి, మాయిశ్చర్ మీటర్‌తో తేమ శాతాన్ని పరీక్షించాలి.
– గోదాముల్లోకి వర్షపు నీరు చేరకుండా పైకప్పులు, గోడలు, నేలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయాలి.
– ధాన్యం బస్తాలను నేరుగా నేలపై కాకుండా ప్యాలెట్లపై నిల్వ చేయాలి. గోడలకు కొంత దూరం ఉంచి గాలి ప్రసరణకు అవకాశం కల్పించాలి.
– నిల్వలను నెలకోసారి పరిశీలించి బూజు, దుర్వాసన, పురుగులు, ఎలుకల ఆనవాళ్లు ఉన్నాయేమో గమనించాలి.
– తడిసిన ధాన్యాన్ని పొడి ధాన్యంతో కలపకూడదు. ప్రభావిత ధాన్యాన్ని వేరుచేసి, నాణ్యతను పరీక్షించి తగిన చర్యలు తీసుకోవాలి.
– పాత, కొత్త ధాన్య నిల్వలను వేరుగా ఉంచాలి. నిల్వ తేదీలు, తేమ శాతం, నాణ్యత వివరాలను నమోదు చేసుకోవాలి.
– తుఫాన్లు, అకాల వర్షాల హెచ్చరికలు వచ్చినప్పుడు ధాన్యాన్ని ముందుగానే సురక్షిత ప్రాంతానికి తరలించాలి.

## బియ్యం ధరలు పెరుగుతాయా?

వాతావరణ పరిస్థితులు పంటల దిగుబడులను ప్రభావితం చేస్తే ఆహార ధాన్యాల సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది. ఉత్పత్తి తగ్గడం, నిల్వల్లో నష్టం, రవాణా ఖర్చులు పెరగడం, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలు కలిసి బియ్యం ధరలపై ప్రభావం చూపవచ్చు. హైదరాబాద్‌లో సన్న బియ్యం కిలో రూ.90కు, బాస్మతి బియ్యం కిలో రూ.500 వరకు చేరుతాయనే ప్రచారాన్ని మాత్రం అధికారిక ధరల సమాచారం లేకుండా నిర్ధారిత వాస్తవంగా పరిగణించకూడదు. బియ్యం ధరలు రకం, నాణ్యత, బ్రాండ్, విక్రయ కేంద్రాన్ని బట్టి మారుతాయి. ఎల్‌నినో ప్రభావం ఒక్కటే ధరల పెరుగుదలకు నిర్ణయాత్మక కారణం కాదు.

## రెండేళ్ల ధాన్య నిల్వల సంరక్షణపై దృష్టి

రానున్న కాలంలో ఆహార ధాన్యాల నిల్వలను సురక్షితంగా ఉంచుకోవాలంటే శాస్త్రీయ నిల్వ పద్ధతులు పాటించడం అత్యవసరం. దీర్ఘకాలం నిల్వ చేయాలనుకునే రైతులు, వ్యాపారులు గోదాముల సామర్థ్యం, తేమ నియంత్రణ, పురుగుల నివారణ, నిల్వ ధాన్యం నాణ్యతపై నిపుణుల సలహాలు తీసుకోవాలి. నిల్వ వ్యవధి ఎంత ఎక్కువగా ఉంటే అంత క్రమబద్ధమైన పర్యవేక్షణ అవసరం. ప్రభుత్వ శాఖలు వాతావరణ అంచనాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంతో పాటు రైతులకు పంటల ప్రణాళిక, నీటి నిర్వహణ, ధాన్యం నిల్వలపై అవగాహన కల్పించాలి. రైతులు కూడా స్థానిక వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలి.

## ముగింపు:

ఎల్‌నినో ప్రభావాన్ని పూర్తిగా నివారించడం మన చేతుల్లో లేకపోయినా, దాని వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవడం మాత్రం సాధ్యమే. శాస్త్రీయ సాగు పద్ధతులు, నీటి పొదుపు, ధాన్యం నిల్వల సంరక్షణతో రైతుల కష్టార్జిత పంటను కాపాడుకోవచ్చు. ఆహార ధాన్యాల వృథాను అరికట్టి భవిష్యత్ అవసరాలకు నిల్వలను భద్రపరచడం ప్రతి ఒక్కరి బాధ్యత. ధాన్యాన్ని కాపాడుకుందాం.. రైతు కష్టాన్ని గౌరవిద్దాం.. ఆహార భద్రతను పరిరక్షిద్దాం!



# నల్లగొండ

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**తుంగతుర్తి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన 61 వీఆర్ఏ వారసుడు రెంటాల నాగేష్ మృతి చెందగా శుక్రవారం జీపీఓల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దాసరి వీరన్న మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంఘం నాయకులు యాదగిరి, కృష్ణ, సురేందర్, ఆంజనేయులు, యాదగిరి, నరేష్, బాలస్వామి, సైదులు, స్వామి, చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి



**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య )**

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎన్‌హెచ్‌ఎం పరిధిలోని అన్ని కేడర్ల ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పెండింగ్ ఇంక్రిమెంట్లు, బోనస్, పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలని, ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు భద్రత కల్పించడంతోపాటు ఇన్సూరెన్స్, ఈహెచ్ఎస్/ఈఎస్ఐ సదుపాయాలు అమలు చేయాలని కోరారు.కరోనా సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని కోరుతూ ధర్నా




**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య )**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని 4 రోజులుగా సమ్మె చేస్తున్న స్పందించని యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలని తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్గొండ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమిషనర్ అరుణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తో పవర్లూమ్ కార్మికుల కూలీరేట్ల ఒప్పంద గడువు ముగిసిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన రేట్లు పెంచాలని గత నాలుగు నెలలుగా అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఒప్పందంలో నెలకు కిలో బెల్లం ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. కూలి రేట్లు పెంచినప్పటికీ బట్టలు తయారు చేసే రకం మార్చి కూలి గిట్టుబాటు కాకుండా కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు ఏమాత్రం సరిపోవటం లేదని కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పండుగ దసరా పండుగ రోజు కార్మికులను సమ్మెలోకి దింపి పస్తులు ఉండే విధంగా యాజమాన్యం వ్యవహరించిందని ఆరోపించారు. తక్షణమే కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు పెంపు దల చేసి సమ్మె విరమింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకం

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- భువనగిరిలో 70వ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్–19 ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం




**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**

విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరిలోని న్యూ డైమెన్షన్ స్కూల్‌లో నిర్వహించిన 70వ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్–19 ఫుట్‌బాల్ టోర్నమెంట్–సెలక్షన్స్‌ను ఆయన క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఉమ్మడి పది జిల్లాల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో పాటు జట్టుగా పనిచేసే స్ఫూర్తి పెంపొందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## డపర్తి ఆగ చెరువుకు

రెండు నెలల్లో కాలువ పనులు పూర్తి
ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**



భువనగిరి నియోజకవర్గంలో సాగునీటి సదుపాయాల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. బస్వాపూర్ హై లెవెల్ కెనాల్ నుంచి వడపర్తి ఆగ చెరువుకు నీటిని అందించేందుకు చేపట్టనున్న కాలువ నిర్మాణ పనులకు శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ కాలువ నిర్మాణం పూర్తయితే భువనగిరి, బీబీనగర్ ప్రాంతాల్లోని రైతులకు సాగునీటి సదుపాయాలు మెరుగుపడనున్నాయి. చెరువులోకి నీరు చేరడం ద్వారా పరిసర ప్రాంతాల వ్యవసాయ భూములకు సాగునీరు అందనుంది.

### రెండు నెలల్లో పనులు పూర్తి

బస్వాపూర్ హై లెవెల్ కెనాల్ నుంచి వడపర్తి ఆగ చెరువుకు నీటిని తరలించేందుకు 7.5 కిలోమీటర్ల పొడవున కాలువ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులను రెండు నెలల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులకు నీటిని అందించే కాలువ పనుల ప్రారంభం చూస్తుంటే దసరా పండుగ నాలుగు రోజుల ముందే వచ్చినంత ఆనందంగా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోటకూర మానస–సురేష్, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ పక్కీర్ కొండల్ రెడ్డి, చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్ జీలుగు సతీష్ పవన్, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య యాదవ్, బీబీనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కార్మికులను పర్మినెంట్ చేసి రూ.26 వేల వేతనం ఇవ్వాలి

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్16 (వార్త వేదిక సూర్య):**

మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మాయ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు భువనగిరి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. భువనగిరి పట్టణంలో మున్సిపల్ కార్మికులు అనేక సంవత్సరాలుగా వీధులు, రహదారులను శుభ్రం చేస్తూ పట్టణ పరిశుభ్రతకు కృషి చేస్తున్నారని మాయ కృష్ణ తెలిపారు. పట్టణంలో వార్డుల సంఖ్య పెరిగినా కార్మికుల సంఖ్య మాత్రం పెరగకపోవడంతో వారిపై పని భారం అధికమైందన్నారు. దీంతో అనేక మంది కార్మికులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ విధులు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అవసరమైన చీపురుకట్టలు, పారలు, గొడ్డళ్లు వంటి పనిముట్లను సకాలంలో అందించడం లేదని, రక్షణ దుస్తులు, రెయిన్‌కోట్లు, బూట్లు, డెటాల్, సబ్బులు, నూనెలు వంటి నిత్యావసరాలను కూడా సరఫరా చేయడం లేదని ఆరోపించారు. పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సమస్యలను అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను అమలు చేయకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని మాయ కృష్ణ హెచ్చరించారు. ఆడెపు వెంకటేష్, గాయపాక లక్ష్మీనారాయణ, సిరిపంగి రవితో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- 310 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై చట్టబద్ధమైన హక్కులులి
- పదేళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం..
ఆదర్శనగర్ అభివృద్ధికి రూ.2 కోట్లులి
- నగరంలో రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ
- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16(వార్తా వేదిక సూర్య):**



పేదల సంక్షేమం, వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పించడం, భవిష్యత్తు తరాలకు మెరుగైన అవకాశాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నగరంలోని క్రిస్టియన్‌పల్లి, ఆదర్శనగర్ ప్రాంతాలకు చెందిన 310 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అన్నపూర్ణ గార్డెన్స్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 523 సర్వే నంబర్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి 310 కుటుంబాలకు ఇళ్లపై చట్టబద్ధమైన హక్కులు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో ఇళ్లు పొందినప్పటికీ సరైన ధ్రువపత్రాలు లేక అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, భవిష్యత్తులో వారసత్వ బదిలీ సహా ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా అన్ని అంశాలను పరిశీలించి పట్టాలు అందిస్తున్నామని వివరించారు. ఈ పట్టాలు కేవలం కాగితాలు కావని, కుటుంబాలకు భరోసానిచ్చే చట్టబద్ధమైన హక్కులని పేర్కొన్నారు.

**కాలనీ అభివృద్ధికి రూ.2 కోట్లు**

ఆదర్శనగర్ కాలనీని నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీ అభివృద్ధికి త్వరలో రూ.2 కోట్లతో పనులు చేపడతామని, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల వంటి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నగరంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. పేదరికానికి కులం, మతం ఉండవని, అన్ని వర్గాల పేదలకు సమాన న్యాయం అందించడమే నిజమైన ప్రజాసేవ అని అన్నారు. నగరంలో గతంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ శాశ్వత పరిష్కారాలు చూపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజోపయోగ కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు.

**విద్య, ఉపాధికి పెద్దపీట**

పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించి వారు ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుందని యెన్నం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన నిధులు ఖర్చు చేయడానికి వెనుకాడబోమన్నారు. మహబూబ్‌నగర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరు చేయించామని, తొలి విడతలో రూ.20 కోట్లతో పనులు ప్రారంభించామని చెప్పారు. ఎంవీఎస్ జూనియర్ కళాశాల పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సుమారు 2,000 మంది విద్యార్థులు చదువుకునేలా తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గర్ల్స్ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.

నడిగడ్డలోని ఒకేషనల్ కళాశాల అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని, పక్కనే ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మరో రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక సాంకేతిక విద్య అందించేందుకు మహబూబ్‌నగర్‌కు రెండు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను తీసుకొచ్చామని, సుమారు రూ.68 కోట్లతో ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాలు ఏర్పాటు చేసి టాటా గ్రూప్ సహకారంతో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో సుమారు 95 శాతం మందికి ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.

**పెండింగ్ సమస్య పరిష్కారం సంతోషకరం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, క్రిస్టియన్‌పల్లిలో తొమ్మిది, పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యను పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ శాఖ ద్వారా ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించి అర్హులకు న్యాయం చేయాలని నిర్ణయించిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. లబ్ధిదారులకు అందించిన పట్టాలు వారి హక్కులకు నిదర్శనమని, కుటుంబాల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం జిల్లా యంత్రాంగానికి సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు. కాలనీలో ఇంకా అభివృద్ధి పనులు అవసరమైతే జిల్లా యంత్రాంగం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, సోషల్ మీడియా కన్వీనర్ సిజే బెనహర్, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజ్మత్ అలీ, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, 10వ డివిజన్ కార్పొరేటర్ రమేష్, ఇతర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

- ప్రభుత్వ పథకాలతో పేద కుటుంబాలకు లబ్ధి: నాయకుల హర్షం..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య):**



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో అర్హులైన పేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టైగర్ రామ్మోహన్ రెడ్డి ఆశీస్సులతో లబ్ధి పొందిన కర్నె లక్ష్మి మన్యంకొండ గారి గృహప్రవేశ వేడుక చౌడాపూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రజిత నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్, మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, డైరెక్టర్లు చెన్నయ్య, వెంకటయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు మన్యం, కొత్తపల్లి శ్రీను, జోగు కృష్ణయ్య, అగ్రహారం జంగన్న, లింగన్నపల్లి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేందర్, సోషల్ మీడియా ప్రతినిధి నరేందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన లక్ష్మి మన్యంకొండ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చేరడం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు..

- కొత్తకోటలో ప్రత్యేక పూజలు.. వాసవి ఏసీ కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):**



దేవీ నవరాత్రుల సందర్భంగా కొత్తకోట పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి ఏసీ కళ్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తదుపరి భవానీమాత ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత గుప్తా, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన పర్వతాపురం మైసమ్మ తల్లి..

- అమ్మవారిని దర్శించుకున్న గ్రామ ప్రముఖులు, రాజకీయ నాయకులు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య):**



శ్రీశ్రీ పర్వతాపురం మైసమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన పెద్దలు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, ఇతర పార్టీల కార్యకర్తలు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ బాలయ్య, ఉపసర్పంచ్ అంబేద్కర్, ఈఓ శ్యాంసుందర్ చారి, ఆలయ అర్చకులు, సిబ్బంది అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పరిశుభ్రతతోనే ఆరోగ్యం.. స్వచ్ఛతతోనే సమాజాభివృద్ధి

- జడ్చర్ల ఎల్ఐసీ కార్యాలయంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం..

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య):**



స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనలో భాగంగా జడ్చర్లలోని భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఎం శంకర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సంగమేశ్వర్‌తో పాటు ఎల్ఐసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొని కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు.

ఈ సందర్భంగా ఎస్‌బీఎం శంకర్ మాట్లాడుతూ.. పరిశుభ్రత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదని, సమాజం పట్ల ప్రతి ఒక్కరికీ ఉన్న సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని తెలిపారు. స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ కానుక



**మిడ్జిల్ అక్టోబర్ 16( వార్తావేదిక సూర్య)**

మిడ్జిల్ మండలశీ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా వారికి నూతన వస్త్రాలు కార్మికులకు పారిశుద్ధ్య సంబంధిత సామాగ్రి అందించడం జరిగింది గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా సేవలందిస్తున్న కార్మికులకు గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం డిప్యూటీ సర్పంచ్ బర్రె జనార్ధన్ గ్రామ ప్రజలు ఈ కార్మికుల సేవలు కీలకమైనవి అని అభినందించారు

## 24 గంటలు వైద్య సేవలు డాక్టర్ మీర్జా

**మిడ్జిల్ అక్టోబర్ 16( వార్తా వేదిక సూర్య )**



మిడ్జిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ మీర్జా తెలిపారు. ఆర్ఎంపీ మరియు పీఎంపీలు హై డోస్ మందులు వాడే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కోరుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటలు వైద్య సేవలు అందిస్తామని తెలిపారు ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ మీర్జా తెలిపారు

## అక్రిడిటేషన్ కార్డుల జారీలో వివక్ష తగదు..

- సీఎం సొంత జిల్లాలోనే జర్నలిస్టులకు అన్యాయమా?
- పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి:
టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాల్ మహారాజ్..

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య):**



మహబూబ్‌నగర్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టి డబ్ల్యూ జె ఎఫ్ ) జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ నాలుగో సమావేశాన్ని వెంటనే నిర్వహించి, పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహులు, కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, కోశాధికారి ఏముల నరసింహులు కోరారు. మూడు విడతల సమావేశాలు జరిగినా పలువురు సీనియర్ జర్నలిస్టులకు కార్డులు అందలేదని, ఇంకా సుమారు 200 మందికి కార్డులు మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. చిన్నా, పెద్దా పత్రికలు, ఛానళ్లు అనే తేడా లేకుండా అర్హులందరికీ సమానంగా కార్డులు ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల పట్ల వివక్ష ఉందనే ఆరోపణలపై అధికారులు స్పందించాలని పేర్కొన్నారు. అక్టోబర్ 15తో పాత బస్సు పాసుల గడువు ముగిసినందున కొత్త కార్డులు జారీ అయ్యే వరకు గడువు పొడిగించాలని కోరారు. అలాగే ఉమ్మడి పది జిల్లాల కేంద్రాల్లోని సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ అవకాశం కల్పించాలని, తెలంగాణ ఉద్యమ కాలంలో జర్నలిజం ద్వారా సేవలందించిన జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 7న ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు నాయకులు తెలిపారు. అర్హులందరికీ కార్డులు మంజూరు చేసినప్పుడే సమస్యకు సరైన పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు.

## మినీ ట్యాంక్ బండ్‌పై దసరా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో మినీ ట్యాంక్ బండ్‌పై దసరా పండుగ సందర్భంగా చేపట్టిన శుభ్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లను ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పరిశీలించారు. దసరా పండుగకు ట్యాంక్ బండ్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. పండుగకు వచ్చే ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సునెంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, పట్టణ అధ్యక్షుడు జక్కా రాజు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు క్యారాలయంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిని కలిసిన జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్ ఎచ్ యం ఉద్యోగులు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తించి సమస్యల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మా.ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా తన వంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చినట్లు ప్రతినిధులు వెల్లడించారు. ఎమ్మెల్యే స్పందన పట్ల ఎన్ ఎచ్ యం జెఏసి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా, శాంతియుతంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని జనరల్ సెక్రెటరీ దామగట్ల కుమార్ తెలిపారు.

## అమ్మవారిని సేవలో మేయర్ గుమ్మల మమత



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య):**

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ బస్టాండ్ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఎర్ర శేఖర్

- సనాతన సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య):**

జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం చొక్కంపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ సమేత తిరుమలనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణం, గరుడ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ, మన సంస్కృతి, సనాతన సంప్రదాయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి ధర్మమని పేర్కొన్నారు. తిరుమలనాథ స్వామివారి కృపాకటాక్షాలతో జడ్చర్ల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 149 || శనివారం || అక్టోబర్ 17, 2026



# పెద్దపల్లి

# రామగుండంలో అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**జీవో 76 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన**

**అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి**

**రామగుండం నగరంలో పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**పెద్దపల్లి అక్టోబర్-16: (వార్త వేదిక సూర్య )**

పెద్దపల్లి జిల్లా రామగుండం నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. లిరామగుండం--లింగాపూర్ రహదారి నిర్మాణ పనులు, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిర్వహణ, 36వ డివిజన్‌లో జరుగుతున్న జీవో 76 దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శారదానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను, మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌నులి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి రామగుండం--లింగాపూర్ రహదారి నిర్మాణ పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, నీటి పైపులైన్లను త్వరితగతిన మార్చేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల మార్పిడి, పైపులైన్ల తరలింపు పనులను వెంటనే చేపట్టి, రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లినూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు జనవరి 15 నాటికి పూర్తి చేయాలిలి

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న నూతన ఆసుపత్రి భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించే దిశగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

లినర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలిలి

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల భవన పనులను పరిశీలించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన వనరులను సమకూర్చుకొని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

లిజీవో 76 దరఖాస్తుల పరిశీలన అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలిలిరామగుండం 36వ డివిజన్‌లో జరుగుతున్న జీవో 76 దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుల సంఖ్యను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించడంతో పాటు, సంబంధిత భూములు సింగరేణి సంస్థకు చెందినవా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, ధ్రువీకరణ ప్రక్రియను అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

లిప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలిలిరామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలోని సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నందున శస్త్రచికిత్సల



సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రజలు శస్త్రచికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**అదనపు తరగతి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి**

రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, శారదానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

**మహిళా సమాఖ్యల సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి**

మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో గౌతమి మహిళా సమాఖ్య, రామగిరి మహిళా సమాఖ్యల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక మెగావాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను పరిశీలించారు. ప్రస్తుతం ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, రోజుకు 6,000 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. అయితే ప్రత్యేక విద్యుత్ లైన్ అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతం రోజుకు సుమారు 4,500 యూనిట్ల విద్యుత్‌ను గుంజపడుగు సబ్‌స్టేషన్‌కు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటుకు సుమారు రూ.28 లక్షల అంచనా వ్యయం అవసరమవుతుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటుతో సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో టీజీఎంసీడీసీ అధికారి విశ్వప్రసాద్,టీజీఎడీసీ ఏఈ రమేష్, ఈఈ రామకృష్ణ, అదనపు డీఆర్డీఏ అధికారి రవీందర్, డీఈ ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాల పనితీరును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

**- పనిచేయని దీపాలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి**



**మంథని, అక్టోబర్ -16, (వార్త వేదిక సూర్య):**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వీధి విద్యుత్ దీపాల పనితీరును మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో వీధి దీపాలు సక్రమంగా వెలుగుతున్నాయా లేదా అని తనిఖీ చేశారు. రాత్రి వేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. పనిచేయని దీపాలను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రాత్రి వేళల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యుడు ఎల్లెంకి వంశీధర్, నాయకుడు జంభోజు సమ్మయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జరిమానా చెల్లించి వ్యాపార లైసెన్సు తీసుకున్న ఎస్ వీ మార్ట్




**మంథని, అక్టోబర్ -16:( వార్త వేదిక సూర్య )**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ వీ మార్ట్ ఎలక్ట్రానిక్స్ అండ్ సూపర్ మార్కెట్ షాపు యాజమాన్యం మున్సిపల్ శాఖ విధించిన రూ.50 వేల జరిమానాను శుక్రవారం చెల్లించడంతో పాటు, రూ.20 వేల రుసుము చెల్లించి వ్యాపార లైసెన్సును పొందడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ, మంథని మున్సిపాలిటీ పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా మున్సిపల్ శాఖ నుండి వ్యాపార లైసెన్సులు పొందాలని సూచించారు. వ్యాపార లైసెన్సులు లేకుండా దుకాణాలు నిర్వహించే వారిపై క్షేత్రస్థాయిలో తనిఖీలు (ఫీల్డ్ వెరిఫికేషన్) నిర్వహించి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులందరూ సకాలంలో వ్యాపార లైసెన్సులు తీసుకోవాలని,

మున్సిపల్ నిబంధనలను పాటించాలని కమిషనర్ కోరారు.

# పాల పిట్టను బంధించడం నేరం




**మంథని, అక్టోబర్ -16, (వార్త వేదిక సూర్య):**

డాక్టర్ బి. ప్రభాకర్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కాళేశ్వరం సర్కిల్ భూపాలపల్లి, జి. కృష్ణ గౌడ్ జిల్లా అటవీ శాఖ అధికారి పెద్దపల్లి ఆదేశాల మేరకు మంథనిలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో జేవీఎస్ చంద్రశేఖర్, గ్రీన్ వారియర్ ఎన్జీవో, మాజీ కౌన్సిలర్ హనుమంతరావు కౌన్సిలర్ మంథని మరియు అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పాలపిట్ట రక్షణ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. పాలపిట్టను బంధించడం వన్య ప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం నేరం. ఈ కార్యక్రమంలో మంథని అడవి క్షేత్రాధిగారి ఎస్ శ్రీనివాస్ రావు, మంథని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో కంకి నల్లి నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- రైతు విజ్ఞాన కేంద్రం**

**శాస్త్రవేత్త డాక్టర్ సంపత్ ఓదెల**

**పెద్దపల్లి,అక్టోబర్ 16, (వార్త వేదిక సూర్య):**

వరి పంటలో కంకి నల్లి (పానికల్ మైట్ / షీత్ మైట్) ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున పెద్దపల్లి జిల్లా రైతులు అప్రమత్తంగా ఉండి, తొలిదశలోనే నివారణ చర్యలు చేపట్టాలని రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త, సమన్వయకర్త , ఎల్‌నినో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సంపత్ ఓదెల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరి పంటలో కంకి నల్లి ఆశించినప్పుడు ఆకుల మధ్య ఈనెలపై, ఆకు తొడుగులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయని, తీవ్రత పెరిగినప్పుడు కంకులు సరిగా అభివృద్ధి చెందకపోవడం, గింజలు పొల్లుగా మారడం, నల్లగా కావడం వంటి లక్షణాలు కనిపించి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆయన వివరించారు. రైతులు పంటను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు.

**గమనించాల్సిన లక్షణాలు:**

ఆకుల మధ్య ఈనెలపై గోధుమ రంగు లేదా నెక్రోటిక్ మచ్చలు కనిపించడం, ఆకు తొడుగులపై గోధుమ రంగు గాయాలు ఏర్పడటం. కంకి బయటకు వచ్చే దశలో ఉధృతి అధికమైతే గింజలు సరిగా నిండకపోవడం,కొన్ని గింజలు రంగు మారి, పొల్లుగా లేదా నల్లగా మారడం.

**నివారణ మరియు యాజమాన్య చర్యలు**

గరిష్ఠ పిలకల దశ నుంచి అంకుర కంకి, కంకి బయటకు వచ్చే దశ వరకు పొలాన్ని క్రమం తప్పకుండా పరిశీలించాలి. పొలంలో కలుపు మొక్కలను, పంట కోత అనంతరం మిగిలిన అవశేషాలను పరిశుభ్రంగా తొలగించాలి.

నత్రజని ఎరువులను పరిమితికి మించకుండా, సిఫార్సు చేసిన మోతాదులో సమతుల్యంగా వాడాలి. పురుగు ఉధృతి ఆధారంగా సస్యరక్షణ మందులను మాత్రమే పిచికారీ చేయాలి.

**రసాయన యాజమాన్యం:**

వరి పానికల్ మైట్ నివారణకు క్రింది మందులను సూచించడమైనది: స్పైరోమెసిఫెన్ 1 మి.లీ. లీటరు నీటికి. డైకోఫాల్ 5 మి.లీ. లీటరు నీటికి. మందుల ఎంపికలో పంట దశ, అనుమతించబడిన మోతాదులను గమనించాలి. రెండు మందులను కలిపి పిచికారీ చేయకూడదు.




రైతులు స్వయంగా మోతాదులను పెంచకుండా, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలను సంప్రదించి సలహాలు పాటించాలని డాక్టర్ సంపత్ ఓదెల కోరారు.

# విదేశీ విద్యానిధి దరఖాస్తు గడువు అక్టోబర్ 31 వరకు పొడిగింపు

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 16,(వార్త వేదిక సూర్య):**

మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి పథకానికి 2026 ఆగస్టు/సెప్టెంబర్ దఫాకు సంబంధించిన దరఖాస్తుల గడువును ఈ నెల 15 నుండి అక్టోబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్య (మాస్టర్స్/డాక్టోరల్) అభ్యసించే అర్హులైన బిసి, ఈబిసి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కుటుంబ వార్షిక ఆదాయం అన్ని మార్గాల ద్వారా కలిపి ₹5 లక్షల కంటే తక్కువగా ఉండాలని,దరఖాస్తు చేసే సమయానికి అభ్యర్థి వయస్సు 35 సంవత్సరాలు లోపు ఉండాలని, డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, జిఆర్ఈ లో కనీసం 260 మార్కులు, జీ -మ్యాట్ లో 500 మార్కులు సాధించి,

టొఫల్ లో కనీసం 60 మార్కులు, ఐల్ట్స్ లో 6.0 స్కోరు లేదా పీట్ లో 50 మార్కులు సాధించి ఉండాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తి సమాచారం కొరకు విద్యార్థులు త్రిబుల్ డబ్ల్యూల్.తెలంగాణాపాస్.సీగ్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు లక్షన్నర వరకు నగదు రహిత వైద్యం

**రవాణా శాఖ అధికారి శ్రీనివాస్**

**పెద్దపల్లి, అక్టోబర్ -16, ( వార్త వేదిక సూర్య):**




పిఎం రహత్ పథకంపై శుక్రవారం భూపాలపల్లి జిల్లా చెల్పూర్ చౌరస్తాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం రహత్ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి ప్రమాద బాధితునికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు నగదు రహిత వైద్య చికిత్స పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్, బస్ స్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లను ప్రదర్శించనున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం, పథకం ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన సూచించారు. ఈ డార్ డిఆర్ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించడంలో సంబంధిత శాఖల సమన్వయం, ప్రజల సహకారం కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంవిఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ**

**మంథని, అక్టోబర్ -16, (వార్త వేదిక సూర్య) :**



శుక్రవారం మున్సిపల్ ఆవరణలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్డీఓ సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాలక వర్గ సభ్యులు, మహిళా ఉద్యోగులు బతుకమ్మ పాటలు, ఆటలతో, కోలాటాలు ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని, పూలను, మహిళలను గౌరవించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. సిబ్బంది ఘనంగా వేడుకలు నిర్వహించడం పట్ల అభినందించారు. ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పండుగ రోజుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మున్సిపల్ యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టిందని, రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారం తో వచ్చే సంవత్సరం గాంధీ చౌక్ లో కానీ గ్రౌండ్ లో పెద్ద ఎత్తున బతుకమ్మ, దసరా ఉత్సవాలు రావణ దహనకాండ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ ప్రజలందరికి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, పాలక వర్గం సభ్యులు,మహిళా ఉద్యోగులు, సిబ్బంది, మున్సిపల్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రంగారెడ్డి



## కోట్ల నిరంజన్ మృతి చాలా బాధాకరం కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ అక్టోబర్ 16 ( వార్త వేదిక సూర్య):-




నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని నేరేడగుమ్మ మండలం కేంద్రాన్ని కి చెందిన అంగన్ వాడి టీచర్ కోట్ల నిరంజన్ మృతి చెందిన విషయం తెలియడంతో వారి నివాసానికి చేరుకొని కోట్ల నిరంజన్ మృత దేహానికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ గారు ఈ కార్యక్రమంలో బాలయ్య,ఆరేకంటీ రాములు, శేఖర్,హరి నాయక్, రాములు నాయక్,విజయ్, కృష్ణ, వెంకటయ్య, అంజి,కోట్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## తుల్జా భవాని దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):-



చింతపల్లి మండల పరిధిలోని పాలెం తండా లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మ వారి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కొరుక్కుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉడుత అక్రం యాదవ్, జైపాల్ నాయక్ నేనావత్ రాము నాయక్,భీమా నాయక్,పరమెష్ నాయక్,విజయ్,హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మహాంకాళి విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆలయ గడప ప్రతిష్ఠ

### భక్తిశ్రద్ధలతో గడప ప్రతిష్ఠ కార్యక్రమం

తుర్కపల్లి 16 ( వార్త వేదిక సూర్య )





శ్రీ మహాంకాళి విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మహాంకాళి పునర్నిర్మాణం,శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నూతన ఆలయ నిర్మాణం లో భాగంగా ఈరోజు గడప ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారి నూతన ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్వహించిన ఈ గడప ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ నిర్మాణం త్వరగా పూర్తై భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షుడు తిప్పారం నాగేష్ చారి, అధ్యక్షుడు కూరెళ్ల నరేష్ చారి, ఉప అధ్యక్షుడు కూరెళ్ల సందీప్ చారి, ప్రధాన కార్యధ్యక్షుడు కూరెళ్ల బాలకృష్ణ, సభ్యులు, మహిళలు భక్తి భావాలతో పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

### - సంగారెడ్డి డివిజన్ తపాలా ఎస్పీ బి. అంబేద్కర్ రాజు




సంగారెడ్డి భారత శక్తి ప్రతినిధి అక్టోబర్ 16 :

తపాలా శాఖ అభివృద్ధికి ఉద్యోగులు మరింత కృషి చేయాలని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ బి. అంబేద్కర్ రాజు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కోహీర్ సబ్ పోస్ట్ ఆఫీస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా పోస్టల్ సేవలను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వివిధ పొదుపు పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత గ్రామీణ తపాల ఉద్యోగులపైన ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా బ్రాంచ్ పోస్ట్ పోస్టర్లు, గ్రామీణ డాక్ సేవక్ లు కష్టపడి పని చేయాలని నొక్కి చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇచ్చిన లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందరూ కష్టపడి పని చేస్తేనే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని తెలిపారు. ఒక్కొక్క బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో 600 పొదుపు ఖాతాలు, 4 లక్షల బీమా ప్రీమియం సేకరించాలన్నారు.జహీరాబాద్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ బి. రత్నయ్య మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్ మెంట్ కు మూల స్తంభాలైన గ్రామీణ తపాలా ఉద్యోగుల పైననే బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ మనుగడ ఆధారపడి ఉందన్నారు. మీ కోసం మీ సంక్షేమం కోసం కొంచెం కష్టమైన ఇష్టపడి పని చేసి ఇచ్చిన టార్గెట్ లను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ రత్నయ్య, సబ్ పోస్ట్ మాస్టర్ మనీష్, మెయిల్ ఓవర్ సీర్ లు డి. శ్రీనివాస్, కిషన్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ వాసవి దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాసం

రాజేంద్రనగర్, అక్టోంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాటేదాన్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకుని చిన్నారుల సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో దేవాలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా, కార్యనిర్వాహక అధ్యక్షుడు అర్థం శ్రీనివాసులు గుప్తా అలాగే ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా, పొదుపు సంఘం అధ్యక్షుడు సరాబు అనంతం గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్తా, కుంచకూరి పుల్లయ్య గుప్తా, సోమ అశోక్ గుప్తా, గుడిపల్లి శేఖర్ గుప్తా, మేడిశెట్టి రమేష్ గుప్తా, ఓరుగంటి మల్లేష్ గుప్తా, వనమాల సురేష్ గుప్తా, సంపత్ కుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, గంగోల వెంకటేష్ గుప్తా, గుడిపల్లి రవీందర్ గుప్తా, వలకొండ విజయకుమార్ గుప్తా, యల్లా బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## డిండి రైతులకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు



### సీఎండీ హామీ

### రైతుల పంటల రక్షణకు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక చొరవ

### పెండింగ్ డీటీఆర్‌ల విడుదలకు విజ్ఞప్తి..

### తాత్కాలిక ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు హామీ

దేవరకొండ అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):-

డిండి రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గడంతో పంటలను కాపాడుకునేందుకు వ్యవసాయ బోర్లపై ఆధారపడుతున్న రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ ) గారికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన సీఎండీ, అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

డిమాండ్ డ్రాఫ్టులు ( డి డి ఎస్) చెల్లించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులకు పెండింగ్‌లో ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను (డీటీర్స్ ) వెంటనే విడుదల చేసి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రస్తుతం సాగులో ఉన్న పంటలను కాపాడుకునేందుకు అత్యవసరంగా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు

డిండి రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో రైతులు బోరు బావులపై ఆధారపడాల్సి వస్తోందని, ఈ సమయంలో విద్యుత్ లోడ్ సమస్యలు ఎదురైతే పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఎమ్మెల్యే వివరించారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, అవసరమైన చోట అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు. ఎమ్మెల్యే బాలు నాయక్ విజ్ఞప్తిపై సీఎండీ సానుకూలంగా స్పందిస్తూ, రైతుల అవసరాలను పరిశీలించి అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల పంటలను కాపాడేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రాధాన్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, ఐకమత్యానికి ప్రతీకగా నవరాత్రి ఉత్సవాలు

## మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక

సికింద్రాబాద్, అక్టోబర్ 16(వార్త వేదిక సూర్య)



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మోండా డివిజన్ పరిధిలోని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను చాటుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒకచోట చేర్చి పరస్పర స్నేహభావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. అదేవిధంగా 2028లో తిరిగి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని కోరారు.

## పల్లె చెరువు అర్జన్ బస్తీలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

రాజేంద్రనగర్, అక్టోంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని పళ్ళచెరువు అర్జన్ బస్తీలో పళ్ళచెరువు యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం లో స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మూలా నక్షత్రం శుభసందర్భంగా చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో పిల్లలందరూ మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రార్థించారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని పేర్కొన్నారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమని అన్నారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహి స్తున్న పల్లె చెరువు యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలందరికీ దేవీ నవ రాత్రి ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి చరణ్, కొంపల్లి జగదీష్, రామస్వామి, జె. సునీల్, రిషి, బొంబాయి రవి, అశోక్ కుమార్, పల్లె చెరువు యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సభావట్ భాషా మృతి బాధాకరం 5000ఆర్థిక సహాయం చేసిన కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ అక్టోబర్ 16 (వార్తా వేదిక సూర్య ):-

చందంపెట మండల పరిధిలోని బండమీది తండా కు చెందిన సభావట్ భాషా గుండె పోటుతో మరణించడం చాలా బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అన్నారు .అనంతరం భాషా మృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 5000రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్,బాణవత్ రమేష్, హరి నాయక్,భాను, కుమార్, రవిందర్, బద్రు, లచ్చిరాం, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, అక్టోబర్ 16(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ వెల్ఫేర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ మాజీ కార్పొరేటర్ కంది నారాయణ అధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో షూటర్ సాయి, సాయి ప్రసాద్, సంజయ్, సుజిత్, ప్రహలడ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గామాత ప్రాంగణంలో సంకల్ప సిద్ధి హోమం

తుర్కపల్లి 16(వార్త వేదిక సూర్య ):



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలోని శ్రీ దుర్గామాత ఆలయ ప్రాంగణంలో సంకల్ప సిద్ధి హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేద పండితులు రాళ్లబండి లంకేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాన్ని నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు. సంకల్ప సిద్ధి హోమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాటేదాన్‌లో దుర్గామాత మండపాన్ని సందర్శించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్ డివిజన్ బాబుల్ రెడ్డి నగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు రాజు స్వామి, సంతు గౌడ్, రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, మధుసూదన్ రెడ్డి, కృష్ణ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, అడికే శివ, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 149
శనివారం
17 అక్టోబర్ 2026

# పోలీస్ ఉద్యోగం పేరుతో మోసం

### ఇద్దరిపై.కేసునమోదు

### కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ.7 లక్షలు డిమాండ్....

### నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించిన పోలీసులు

యాచారం, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):

పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేసిన ఘటనలో సయ్యద్ సమీర్, వినాయక్‌లపై యాచారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాధితుడు మోరా ఎదుకొండులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి. ఎస్సై సతీష్. లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఫిర్యాదు వివరాల ప్రకారం.. కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించిన నిందితులు తొలుత రూ.2,500 వసూలు చేసి నకిలీ రసీదు ఇచ్చినట్లు బాధితుడు ఆరోపించారు. అనంతరం ఉద్యోగం ఇప్పించేందుకు రూ.7 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

ఈ ఘటన నేపథ్యంలో యాచారం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మి డబ్బులు చెల్లించి మోసపోవద్దని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి అధికారిక ప్రకటనలు, సంబంధిత ప్రభుత్వ శాఖల సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని తెలిపారు. ఎవరైనా ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్‌హెచ్‌ఓ కోరారు. ఈ మేరకు కేసు కట్టి నిండుతులను రీమాండ్




కు తరలించినట్లు తెలిపారు

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు ఘనంగా పూజలు



### చిన్నపిల్లలకు నోటుబుక్కులు పంపిణీ చేసిన సాధుప్రతాప్ రెడ్డి.

కూకట్ పల్లి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గ బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో శ్రీ దేవి శరన్నవరాత్రి 6వ రోజు సరస్వతి మత అవతారంలో అమ్మ వారు భక్తులకి దర్శనమించారు. ఆలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాప్ రెడ్డి సరస్వతీ దేవి సందర్భంగా చిన్న పిల్లలకు నోట్ బుక్స్, పెన్స్ సరస్వతీ మాత పూజ లో ఉంచి పిల్లలందరికీ అందజేశారు. అనంతరం సాధు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ హిందూ మతం లోని ముఖ్యమైన దేవతా మూర్తులలో సరస్వతి దేవి చదువుల తల్లిగా ఆరాధించబడుతుంది. ఈ దేవి త్రిమూర్తులలో ఒకరైన బ్రహ్మ దేవేరి, వేదాలు, పురాణాలలో విపులంగా సరస్వతీ నది కూడా ప్రస్తావించబడిందని అన్నారు. కొన్ని పురాణ గాథలు సరస్వతీ దేవి, సరస్వతీ నది చరిత్రలను అనుసంధానిస్తాయని, నవరాత్రి, వసంత పంచమి ఉత్సవాలలో సరస్వతీదేవి ఆరాధన ప్రముఖంగా జరుగుతుందని అన్నారు.



## నల్లగొండ



### ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలను పురస్కరించుకొని ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా బర్కతపుర బిజెపి పార్టీ కార్యాలయంలోని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా బొగ్గు గనుగుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలంటే ముందుగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఓటు హక్కు కలిగి ఉండటం పౌరుల బాధ్యతతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ, అర్హులైన గ్రాడ్యుయేట్లకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం, పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొంతం దీపిక, కేతనేని సరళ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై బీజేపీ ముందస్తు సన్నాహక సమావేశం

రాజేంద్రనగర్, అక్టోంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్ డివిజన్ల నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు, బూత్ స్థాయి బాధ్యతలు, శక్తికేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పాండు యాదవ్, అడికే జనార్ధన్, శ్రీకాంత్ రెడ్డి, వి. లక్ష్మీ, నవారు మురళీధర్ రెడ్డి, సి. రమణ, బి. నర్సింహ, కె. బాబు, నర్సి రెడ్డి, అంజమ్మ, రాజు, ఎ. శివ, మధుసూదన్ రెడ్డి, రామకృష్ణ, రాజకుమార్, సురేష్ యాదవ్, రవి, నాగమణి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## డిండి ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ఆపాలి: సీఎం రేవంత్‌కు డీకే అరుణ డిమాండ్

జడ్చర్ల, అక్టోబర్16: నీవు నిజమైన పాలమూరు బిడ్డవే అయితే డిండి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మహబూబ్‌నగర్ ఎంపీ, బీజేపీ నేత డీకే అరుణ డిమాండ్ చేశారు. అప్పుడే నిన్ను కొండారెడ్డి పులిబిడ్డ అంటారని పేర్కొన్నారు. శుక్రవారం జడ్చర్లలో బీజేవైఎం క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో డిండి ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాల్సిందేనని తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పక్కన పెట్టిన ఈ ప్రాజెక్టును మళ్లీ మీరెందుకు చేపడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని మహబూబ్‌నగర్ ఎంపీ సూటిగా ప్రశ్నించారు. పాలమూరు జిల్లా నుంచి ముఖ్యమంత్రిని చేసినందుకు ఈ ప్రాంత రైతుల గొంతులు కోస్తావా? అంటూ సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగారు. మీ స్వార్థం చూసుకోకండి పాలమూరు కరువును చూడండంటూ నల్గొండ రెడ్డిలకు ఈ సందర్భంగా ఎంపీ అరుణ సూచించారు. పాలమూరు జిల్లా కన్నా అధిక ఆయకట్టు నల్గొండ జిల్లాలోనే ఉందని గుర్తు చేశారు.

మీరు బాగుండాలి మేము బాగుండాలనే గుణం ఉండాలి కానీ.. మేమే బాగుండాలనే ఉద్దేశం మంచిది కాదని వారికి డీకే అరుణ హితవు పలికారు. పాలమూరుని ఎండబెట్టాలనే ఉద్దేశంతోనే డిండి ప్రాజెక్టును తెస్తున్నారా? అని సందేహం వ్యక్తం చేశారు. పాలమూరు వలసలు కొనసాగించాలనేదే మీ ఉద్దేశ్యమా? అని ప్రశ్నించారు. డిండి ప్రాజెక్ట్ నిర్మాణంతో



పాలమూరు జిల్లా ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా వారంతా భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో తమ ఒత్తిడితోనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిపి వేశారని గుర్తు చేశారు. పాలమూరు నుంచి ఎంపీగా గెలిచి ఆ జిల్లా ప్రజలు గొంతు కోస్తావా? అని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను నిలదీయడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ ప్రస్తావించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ కానుకలు

### సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు సేవా స్ఫూర్తి

కూకట్‌పల్లి, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య):





శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీకి చెందిన సామాజిక కార్యకర్త పొన్నాల నాగరాజు జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పట్ల తనకున్న గౌరవం, మానవత్వాన్ని చాటుకుంటున్నారు. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా విధి నిర్వహణలో భాగంగా ప్రజారోగ్య పరిరక్షణకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత తొమ్మిదేళ్లుగా నూతన వస్త్రాలు, స్వీట్ బాక్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పదో సంవత్సరంలోనూ ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించడం విశేషం. తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందించే కార్మికుల శ్రమను గుర్తించి, వారికి పండుగ ఆనందాన్ని పంచడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. సమాజం కోసం శ్రమించే కార్మికులకు గౌరవం, గుర్తింపు అందిస్తూ పొన్నాల నాగరాజు తన సేవా స్ఫూర్తితో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ నిఖిల్ సృజిత్

రాజేంద్రనగర్, అక్టోంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :



నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ కల్యాణ్ చక్రవర్తిని శివరాంపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)కు చెందిన డాక్టర్ నిఖిల్ సృజిత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కల్యాణ్ చక్రవర్తికి డాక్టర్ నిఖిల్ సృజిత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడటం వంటి అంశాలు ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన ప్రయోజనాలు కల్పించవచ్చని పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



రాజేంద్రనగర్, అక్టోంబర్ 16 ( వార్త వేదిక సూర్య ) :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల సమితి నిర్వహించిన బతుకమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అక్టోబర్ 15, గురువారం సాయంత్రం సీపీఐ మండల కార్యాలయం ఏ.ఆర్. దేవరాజ్ భవన్ సమీపంలో ఈ వేడుకలను నిర్వహించారు. మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి, మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను



పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. మహిళల ఐక్యత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, మండల బీసీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సదానంద్ గౌడ్, మనోజ్, భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు కన్యగారి లక్ష్మి, కార్యదర్శి మునేశ్వరి, మండల కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు సలీం, సయ్యద్ కాజా అలాగే మండలంలోని వివిధ శాఖల కార్యదర్శులు పాండు, శ్రీరాములు, సాబీర్, సరూప, వాణి, హుస్సేన్ భాయ్, శాంతమ్మతో పాటు శ్రీను, జంగయ్య, మౌనిక, జ్యోతి, శాలిని, మధు, సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె ఇంటికి వెళ్ళిన మహిళ అదృశ్యం

బాలానగర్, అక్టోబర్ 16 (వార్త వేదిక సూర్య) :

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్‌లోని వినాయక్ నగర్‌కు చెందిన 60 ఏళ్ల కె. ఇందిర అదృశ్యమయ్యారు. ఈ నెల 16వ తేదీ ఉదయం తన చిన్న కుమార్తె ఇంటికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై ఆమె కుమార్తె నల్లబోతుల స్నేహ బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. కె. ఇందిర ఈ నెల 16వ తేదీ ఉదయం సుమారు 8:30 గంటలకు ఇంటి నుంచి బయలుదేరారు. అయితే, ఆమె వెళ్లాల్సిన ప్రదేశానికి చేరుకోకపోవడంతో పాటు ఇంటికి కూడా తిరిగి



రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఫిర్యాదు స్వీకరించిన బాలానగర్ పోలీసులు వివరాలను వెల్లడిస్తూ, ఆమె ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలని కోరారు. ఆమెకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే బాలానగర్ పోలీస్ స్టేషన్ నంబర్ 8712663209 లేదా బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ నంబర్ 8712663200కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మహిళ ఆచూకీ గుర్తించి ఆమెను కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.



## 100 బంతుల్లో 151 పరుగులు!

భారత అండర్ 19 వన్డే టోర్నమెంట్ వినూ మన్కడ్ ట్రోఫీ మ్యాచ్‌లో టీమిండియా మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ వారసుడు అన్వయ్ ద్రవిడ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. గుజరాత్ జట్టుతో మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి విధ్వంసకర సెంచరీ బాదాడు. కేవలం 100 బంతుల్లోనే 151 పరుగులతో దుమ్ములేపాడు. కాగా ఈ దేశీ వన్డే టోర్నీలో అన్వయ్ ద్రవిడ్ కర్ణాటక జట్టు సారథి వ్యవహరిస్తున్నాడు.

ఇవాళ (శుక్రవారం) నాటి మ్యాచ్‌లో కర్ణాటక- గుజరాత్ అండర్-19 జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన కర్ణాటక తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. గుజరాత్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 357 పరుగుల

# రాహుల్ ద్రవిడ్ కుమారుడి విధ్వంసం

మేర భారీ స్కోరు సాధించింది. ఐదు, ఆరో స్థానాల్లో వచ్చిన సమీర్ భండారి 88 బంతుల్లో 119 పరుగులు, యశ్ పంజ్వాని 57 బంతుల్లో 106 పరుగులతో విధ్వంసకర అజేయ సెంచరీలు బాదారు.

అనంతరం 357 పరుగుల లక్ష్య చేధనకు కర్ణాటక దిగగా.. ఓపెనర్లు రోహిత్ రెడ్డి (26), నితీశ్ ఆర్య (6) విఫలమయ్యారు. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ ధ్రువ్ క్రిష్ణన్, కెప్టెన్ అన్వయ్ ద్రవిడ్ కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ధ్రువ్ 100 బంతుల్లో 130 పరుగులు సాధించగా.. అన్వయ్ కూడా శతక్కొట్టాడు. కేవలం 100 బంతుల్లోనే 20 ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో అన్వయ్ 151 పరుగులు సాధించాడు. మిగిలిన వారిలో తేజస్ రెడ్డి 9 బంతుల్లో 21 నాటౌట్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఈ క్రమంలో 45.3 ఓవర్లలో కర్ణాటక ఐదు వికెట్ల నష్టానికి 352 పరుగులు చేసింది. అయితే, ఈ మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించగా.. వీజేడీ (విజయదేవన్ మెథడ్) పద్ధతి ప్రకారం.. కర్ణాటక ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# విండీస్‌తో ఐదో టీ20: అర్ష్‌దీప్ సింగ్‌కు గాయం.. భువీకి పిలుపు



భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పునరాగమనం అనుకున్న దాని కంటే ముందుగానే జరగనుంది. శనివారం బెంగళూరు వేదికగా విండీస్‌తో జరగనున్న నిర్ణయాత్మక ఐదో టీ20కి భారత జట్టులో భువీకి స్థానం కల్పించారు. నాలుగో టీ20లో స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ గాయపడ్డాడు. అతడి స్థానంలో భువీని తీసుకోనున్నట్లు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది.

కాగా ఈ ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 2-2 తేడాతో సమంగా నిలిచిన సంగతి తెలిసిందే. స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల భువీ.. భారత జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. అనుభవజ్ఞుడైన ఈ పేసర్ రాకతో చివరి టీ20కు బౌలింగ్ విభాగంలో అదనపు బలం చేకూరనుంది. అయితే తుది జట్టులో అతడికి చోటు దక్కుతుందా? అనేది వేచి చూడాలి. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు భువీని ఎంపిక చేశారు. అయితే కివీస్ పర్యటనకు ముందుగానే అతడిని అంతర్జాతీయ మ్యాచ్‌లో చూసే అవకాశం రావడంతో అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. నాలుగేళ్ల తర్వాత భువీ భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు.



# న్యూజిలాండ్ టూర్: భారత జట్ల ప్రకటన..

భారత జట్టు వచ్చే నెలలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 1 వరకు జరగనున్న సుదీర్ఘ పర్యటనలో ఐదు టీ20లు, 2 టెస్టులు, 5 వన్డేలు ఆడనుంది. వన్డే సిరీస్‌కు సంబంధించిన భారత జట్లను బీసీసీఐ శుక్రవారం ప్రకటించింది. కాగా తొలి మూడు వన్డే మ్యాచ్‌లకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా.. 4,5 వన్డేలకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించనున్నాడు. ఆఖరి రెండు వన్డేలకు గిల్, కేఎల్ రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణ, అన్షుల్ కాంబోజ్ దూరం కానున్నారు. వీరి ప్లేస్‌లో శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మ, ఆకిబ్ నబీ, కుమార కుషాగ్రా, యశ్ ఠాకూర్ ఆడనున్నారు. ఇక టెస్టు జట్టు విషయానికొస్తే, మహ్మద్ షమీకి సెలెక్టర్లు ఈ సారి కూడా అవకాశం ఇవ్వలేదు. గాయం బారిన పడిన ఆకాశ్ దీప్ తిరిగి జట్టులో చేరాడు.

**భారత జట్టు(తొలి మూడు వన్డేలకు):**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్‌దీప్ యాదవ్

**భారత జట్టు(4,5 వన్డేలకు):**

శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, నమన్ ధీర్, ఆకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, కుమార్ కుషాగ్ర, సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్‌దీప్ యాదవ్

**భారత టెస్టు జట్టు:**

శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, అన్షుల్ కాంబోజ్, బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, సాయి సుదర్శన్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, సిరాజ్

# వైభవ్ ఆడితే చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

## టీమిండియా మాజీ కోచ్





వెస్టిండీస్‌తో నిర్ణయాత్మక ఐదో టీ20 శనివారం బెంగళూరు వేదికగా జరగనుంది. ఈ సిరీస్‌లో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి ఒక్క అవకాశం కూడా రాలేదు. ప్రతి మ్యాచ్‌కు ముందు ఈ 15 ఏళ్ల కుర్రాడికి అవకాశం దక్కుతుందా? లేదా? అనే చర్చ సాగుతూనే ఉంది. ఈ విషయంపై టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వైభవ్ ఆడితే చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపాడు.

'వైభవ్ సూర్యవంశీ ఆడితే చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. బెంగళూరు వంటి పిచ్‌పై ఆ కుర్రాడు అదరగొడతాడు. అయితే వైభవ్‌కు ఛాన్స్ ఇవ్వాలనుకుంటే ఓపెనర్‌గానే బరిలోకి దించాలి. వేరే ఏ స్థానంలో ఆడించినా అది వర్కౌట్ అవుతుందని నేను అనుకోను. అలా అని వన్ డౌన్ బ్యాటర్‌ను కూడా మార్చొద్దు. వైభవ్ ఆటను చూడాలని ఎంత ఆసక్తిగా ఉన్నప్పటికీ ఇప్పుడున్న పరిస్థితుల్లో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయకపోవడమే మంచిది. నేను మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఉంటే బౌలింగ్ విభాగంలోనే మార్పులు చేస్తాను' అని నాయర్ స్పష్టం చేశాడు.

ప్రస్తుత సిరీస్‌లో భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజు శాంసన్ మిశ్రమ ఫలితాలు సాధిస్తున్నారు. అభిషేక్ నాలుగు మ్యాచ్‌ల్లో 139 పరుగులు చేశాడు. ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో కేవలం 30 బంతుల్లోనే 69 పరుగులు చేసి సత్తా చాటాడు. మరోవైపు సంజు శాంసన్ 152 పరుగులతో రాణించాడు. రాంచీలో 41 బంతుల్లో 82 పరుగులు చేయగా.. హైదరాబాద్‌లో 23 బంతుల్లో 56 పరుగులతో మెరిశాడు. అయినప్పటికీ కొన్ని మ్యాచ్‌ల్లో వీరు తక్కువ స్కోర్లకే పరిమితం కావడంతో వైభవ్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ క్రమంలో సిరీస్ విజేతను నిర్ణయించే కీలక పోరులో వైభవ్ బరిలోకి దిగుతాడా? లేక మరోసారి బెంచ్‌కే పరిమితమవుతాడా? అన్నది ఆసక్తికరంగా మారింది.

# జింబాబ్వేతో తొలి టీ20: కెప్టెన్‌గా స్మృతి.. టాస్ నెగ్గిన భారత్



మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా మరికాసేపట్లో రాయ్‌పూర్ వేదికగా భారత్-జింబాబ్వే మహిళా జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన టీమిండియా.. ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో జింబాబ్వే తొలుత బ్యాటింగ్‌కు దిగనుంది. అయితే పూర్తి స్థాయి కెప్టెన్‌గా స్మృతి మంధానకు ఇది తొలి మ్యాచ్ కావడం విశేషం. ఈ మ్యాచ్‌తో కర్ణాటకకు చెందిన యువ ప్లేయర్ నికీ ప్రసాద్ అరంగేట్రం చేయనుంది.

**భారత తుది జట్టు:**

స్మృతి మంధాన(కెప్టెన్), షఫాలీ వర్మ, అనుష్క శర్మ, హర్మన్ ప్రీత్ కౌర్, నికీ ప్రసాద్, రిచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, శ్రీచరణి, అరుంధతీ రెడ్డి, నందనీ శర్మ, క్రాంతి గౌడ్

# మద్యం నా జీవితాన్ని తారుమారు చేసింది

## అది నాకు పునర్జన్మే: చాహల్



టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న కష్టాల గురించి తొలిసారి మాట్లాడాడు. మద్యానికి బానిస కావడం, విడాకుల తర్వాత మానసికంగా కుంగిపోవడం, ఆందోళన, పానిక్ అటాక్స్‌తో ఇబ్బందులు పడినట్లు వెల్లడించాడు. పరిస్థితులు చేయి దాటిపోతున్నాయని గుర్తించి.. మద్యానికి దూరమవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. ఈ సందర్భంగా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రాతో తాజాగా జరిగిన పాడ్‌కాస్ట్‌లో చాహల్ పలు విషయాలను పంచుకున్నాడు.

'యంగేజ్ నుంచే పార్టీలు వెళ్లే అలవాటు ఉంది. 2011లో తొలిసారి ఐపీఎల్ ఆడాను. అప్పట్లో ఏబీ డివిలియర్స్ ఒకసారి నాతో మాట్లాడుతూ.. జీవితంలో సమతుల్యత చాలా ముఖ్యమని చెప్పాడు. ఆ మాట వినడానికి సులభంగానే ఉన్నా.. ఆచరించడం అంత సులభం కాదు. విడాకుల తర్వాత పరిస్థితులు చేయి దాటిపోయాయి. మానసికంగా కుంగిపోయా. గతేడాది కౌంటీ క్రికెట్ ఆడిన తర్వాత మద్యం విషయంలో హద్దులు దాటుతున్నానని అనిపించింది. దీంతో రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేరి 26 రోజుల పాటు ఉన్నాను. ఇప్పుడు పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో తెలుసుకున్నాను. క్రికెట్‌పై దృష్టి పెట్టా. ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నా. ఐపీఎల్‌లో కూడా మెరుగ్గా రాణిస్తున్నా. పబ్లిక్ ఫిగర్‌గా ఉన్నప్పుడు ఏ విషయమైనా ఇట్టే వైరల్ అయిపోతుంటుంది. సోషల్ మీడియాలో నాపై చాలానే విమర్శలు వచ్చాయి. అలాగని ప్రతి కామెంట్‌కూ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. వాటిని పక్కన పెట్టి నా పని నేను చూసుకుంటున్నా' అని చాహల్ వెల్లడించాడు.

**సరదాగా చేస్తున్నారని అనుకున్నా..**

ఓ క్రికెటర్ 15వ అంతస్తులోని బాల్కనీ నుంచి తనను వేలాడదీదశాడని గతంలో చాహల్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కూడా చాహల్ మాట్లాడాడు. 'అప్పుడు బెంగళూరులో ఆర్సీబీ పార్టీ ఇచ్చింది. నేనప్పుడు ముంబై జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఆ పార్టీలో అప్పటికే ఓ వ్యక్తి బాగా తాగేసి ఉన్నాడు. ఆస్ట్రేలియా నుంచి వచ్చిన ప్లేయర్ అనుకుంటా. కానీ వాళ్లు సైమండ్స్, ఫ్రాంక్లిన్ కాదు. నన్ను పిలిచి పైకి ఎత్తాడు. సరదాగా చేస్తున్నారు లే అనుకున్నా. కానీ బాల్కనీ వద్ద నన్ను కిందకి వేలాడదీసేందుకు ప్రయత్నించాడు. అతడి మెడను గట్టిగా పట్టుకుని ఉన్నా. గదిలోకి అందరూ షాకై చూస్తున్నారు. కాసేపటికి అందరూ కలగజేసుకుని నన్ను బయటకు లాగారు. అప్పటికీ అతడు బాగా నవ్వుతూ కనిపించాడు. నాకైతే అది పునర్జన్మలాగా అనిపించింది' అని చాహల్ తెలిపాడు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

సంపుటి : 2
సంచిక : 149

శనివారం
17 అక్టోబర్ 2026



# నాగ్ అశ్విన్ ప్లాన్స్ వింటుంటే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ లైనప్‌లో ఉన్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్టుల్లో 'కల్కి 2' ముందు వరుసలో ఉంటుంది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ విజువల్ వండర్‌గా తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' వరల్డ్ వైడ్‌గా ఎలాంటి సంచలనం సృష్టించిందో తెలియంది కాదు. బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడమే కాకుండా, ఇండియన్ సినిమా స్థాయిని గ్లోబల్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ఇప్పుడు అందరి దృష్టి ఈ సినిమా సీక్వెల్‌పైనే పడింది. పార్ట్ 2 కోసం ఫ్యాన్స్ ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే, ఈ సీక్వెల్ కోసం నాగ్ అశ్విన్ చేస్తున్న ప్లాన్స్ వింటుంటే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే!

సాధారణంగా హాలీవుడ్ ఇండస్ట్రీలో మార్వెల్, డీసీ లాంటి బిగ్గెస్ట్ స్టూడియోలు సినిమాటిక్ యూనివర్స్ కాన్సెప్ట్‌తో ప్రపంచవ్యాప్తంగా రికార్డులు కొల్లగొట్టాయి. సరిగ్గా అదే స్ట్రాటజీని మన ఇండియన్ మైథాలజీతో మిక్స్ చేసి, ఒక భారీ 'కల్కి సినిమాటిక్ యూనివర్స్'ని నాగ్ అశ్విన్ సిద్ధం చేస్తున్నారు. పార్ట్ 1 కేవలం ఒక చిన్న శాంపిల్ మాత్రమేనని, అసలైన కథ, అసలైన ప్రపంచం ముందు ముందు విస్తరించబోతోందని తాజా బజ్ స్పష్టం చేస్తోంది. తాజాగా ఫిలిం నగర్ సర్కిల్స్ నుంచి వినిపిస్తున్న సరికొత్త సమాచారం ప్రకారం.. నాగ్ అశ్విన్ కేవలం సినిమాలతోనే ఆగడం లేదు. కల్కి యూనివర్స్‌లోని కీలక పాత్రలను మరింత లోతుగా పరిచయం చేసేందుకు ప్రత్యేకంగా వెబ్ సిరీస్‌లను కూడా ప్లాన్ చేస్తున్నారట. పార్ట్ 1 లో కెప్టెన్ పాత్రలో కనిపించి మెప్పించిన దుల్కర్ సల్మాన్ రోల్ వెనుక పెద్ద బ్యాక్‌స్టోరీ ఉంది. ఆ పాత్ర ఆధారంగా ఒక సెపరేట్ సిరీస్ వచ్చే ఛాన్స్ ఉందని వార్తలు వస్తున్నాయి.

దీంతో పాటు, ఈ యూనివర్స్‌లోకి మరో టాలెంటెడ్ నటి సాయి పల్లవి ఎంట్రీ ఇవ్వబోతోందనే టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఆమె పాత్రపై కూడా ఒక స్టాండలోన్ సిరీస్ లేదా ప్రత్యేక ఎపిసోడ్స్ ప్లాన్ చేస్తున్నారట. అంటే మెయిన్ స్టోరీ ప్రభాస్ లీడ్ రోల్‌లో బిగ్ స్క్రీన్‌పై నడుస్తుండగానే, మిగతా పాత్రల ప్రయాణాన్ని ఓటీటీ వేదికగా సిరీస్ రూపంలో ఆడియన్స్‌కు అందించే భారీ వ్యూహం కనిపిస్తోంది. నిజానికి నాగ్ అశ్విన్ ప్లానింగ్ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుంది. పార్ట్ 1 రిలీజ్ కావడానికి ముందే 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో రెండు ఎపిసోడ్ల యానిమేషన్ సిరీస్‌ను తీసుకొచ్చారు. అది సినిమా ప్రమోషన్లకు ఎంతలా ప్లస్ అయ్యిందో ప్రత్యక్షంగా చూశాం. ఇప్పుడు అదే ఫార్ములాను లైవ్-యాక్షన్ సిరీస్‌ల రూపంలో ఇంప్లిమెంట్ చేస్తే మాత్రం మన దగ్గర ఒక హాలీవుడ్ రేంజ్ సినిమాటిక్ యూనివర్స్ ఆవిష్కృతం కావడం ఖాయం. ఒకవైపు ప్రభాస్ భైరవ పాత్ర రూపాంతరం, మరోవైపు అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ క్యారెక్టర్, ఇంకోవైపు సుప్రీమ్ యాస్కిన్‌గా కమల్ హాసన్ విధ్వంసం.. వీటన్నింటి మధ్య దుల్కర్, సాయి పల్లవి లాంటి స్టార్స్ చుట్టూ తిరిగే సమాంతర కథనాలు కూడా తోడైతే, ఈ ప్రాజెక్ట్ రీచ్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించడానికే రోమాలు నిక్కబొడుచుకుంటున్నాయి. దర్శకుడు నాగ్ అశ్విన్ మైండ్‌లో ఉన్న విజన్ చూస్తుంటే, ఆయన ఇండియన్ సినిమా హిస్టరీలోనే ఎవరూ టచ్ చేయని సరికొత్త బెంచ్‌మార్క్ సెట్ చేయబోతున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. మరి కల్కి సినిమాటిక్ యూనివర్స్ నుంచి రాబోయే ఈ స్పిన్-ఆఫ్ సిరీస్‌లు ఎలాంటి సంచలనాలను సృష్టిస్తాయో చూడాలి.



# సత్యం సుందరం.. ఆ స్టార్స్ కోసమే రాశాను

కోలీవుడ్ నటుడు విజయ్ సేతుపతి, అగ్ర హీరోయిన్ త్రిష ప్రధాన పాత్రల్లో నటించి ఘనవిజయం సాధించిన రొమాంటిక్ కల్ట్ క్లాసిక్ చిత్రం 96. దర్శకుడు సి. ప్రేమ్‌కుమార్ తెరకెక్కించిన ఈ సినిమా తెలుగులో జాను పేరుతో రీమేక్ అయిన సంగతి తెలిసిందే. తెలుగులో శర్వానంద్, సమంత నటించిన ఈ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. 96 సినిమాలో మొదట జాను పాత్ర కోసం మొదట నటి జ్యోతికను సంప్రదించారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా ఈ వదంతులపై దర్శకుడు ప్రేమ్‌కుమార్ స్పందించి పూర్తి క్లారిటీ ఇచ్చారు.

'మొదటి నుంచి జాను పాత్రకు త్రిషనే అనుకున్నాను. అయితే అప్పట్లో త్రిష వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటం వల్ల డేట్స్ సర్దుబాటు కాలేదు. ఆ సమయంలో వేరే హీరోయిన్‌ను తీసుకోవాలని ఒత్తిడి కూడా తెచ్చారు. కానీ, చివరకు త్రిష తన షెడ్యూల్‌ను మార్చుకుని డేట్స్ కేటాయించడంతో 96 పట్టాలెక్కింది. నేను స్క్రిప్ట్ రాసేటప్పుడే పాత్రలకు సరిపడే నటీనటులను మనసులో ఊహించుకుంటాను. ఈ సినిమాకి విజయ్ – త్రిషలను మైండ్‌లో ఫిక్స్ చేసుకున్నాను' అని చెప్పుకొచ్చాడు.

ఇక ఈ సినిమా తరువాత ఆయన తెరకెక్కించిన చిత్రం మెయ్యళగన్. తెలుగులో సత్యం సుందరంగా రిలీజ్ అయ్యింది. కార్తీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా కోసం ప్రేమ్ కుమార్ మొదట రజనీకాంత్, కమల్ హాసన్ ని అనుకున్నాడట. వారిని ఊహించుకొనే ఈ కథను రాసినట్లు ఆయన చెప్పుకొచ్చాడు. సినిమా విడుదలై ఇన్ని సంవత్సరాలు గడిచినా ప్రేక్షకులు ఇంకా తన సినిమాపై ఆ ప్రేమను కురిపిస్తుండటం చాలా ఆనందంగా ఉందని తెలిపాడు. అంతేకాకుండా కథలే తనను నడిపిస్తాయని, కొన్నిసార్లు కథలు వచ్చినా అవి పట్టాలెక్కవని చెప్పుకొచ్చాడు. ఏదిఏమైనా సత్యం సుందరం కనుక రజనీ, కమల్ చేసి ఉంటే మాత్రం వేరే లెవెల్ లో ఉండేదని నెటిజన్స్ చెప్పుకొస్తున్నారు.



# పునీత్ రాజ్‌కుమార్ చివరి క్షణాల్లో ఏం జరిగింది?

## డాక్టర్ సంచలన వ్యాఖ్యలు

కన్నడ చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు పునీత్ రాజ్‌కుమార్ మరణం అభిమానులను ఇప్పటికీ కలచివేస్తూనే ఉంటుంది. ఎంతో ఆరోగ్యంగా, చురుగ్గా కనిపించిన ఆయన ఆకస్మికంగా కన్నుమూయడం సినీ ప్రపంచాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. అయితే, ఆయన మరణానికి ముందు జరిగిన పరిణామాల గురించి తాజాగా డాక్టర్ రమణారావు వెల్లడించిన వివరాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. 2021 అక్టోబర్ 29న పునీత్ రాజ్‌కుమార్ కిక్‌బాక్సింగ్ వ్యాయామం చేసినట్లు డాక్టర్ రమణారావు తెలిపారు. సుమారు గంటన్నర పాటు వ్యాయామం చేసిన అనంతరం ఆయన తీవ్రంగా అలసిపోయి తన క్లినిక్‌కు వచ్చినట్లు వివరించారు. సాధారణంగా ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపించే పునీత్ ఇలా రావడంతో ఆయన ఆరోగ్య పరిస్థితిని పరీక్షించినట్లు వెల్లడించారు.

**ఈసీజీలో కనిపించిన కీలక సంకేతాలు**

'పునీత్‌కు వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు ఈసీజీలో గుండెపై ఒత్తిడికి సంబంధించిన సంకేతాలు కనిపించాయి. పరిస్థితిని గుర్తించిన వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశాం. అయితే, ఆసుపత్రికి చేరుకోవడానికి మరో నిమిషం మాత్రమే ఉందనగా ఆయన గుండె కొట్టుకోవడం ఆగిపోయింది. వెంటనే ఆయనకు వైద్య సహాయం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ, పునీత్‌ను కాపాడలేకపోయాం' అని డాక్టర్ రమణారావు వెల్లడించారు.

**అభిమానుల గుండెల్లో చెరగని స్థానం**

పునీత్ రాజ్‌కుమార్ కేవలం నటుడిగానే కాకుండా సేవా కార్యక్రమాలతోనూ ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్నారు. తెరపై తన నటనతో కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న పునీత్ రాజ్‌కుమార్.. తన సేవా కార్యక్రమాలు, ఆప్యాయతతో అభిమానుల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన ఆకస్మిక మరణం ఆరోగ్యం, గుండె సంబంధిత సమస్యల విషయంలో అప్రమత్తత ఎంత ముఖ్యమో గుర్తుచేసింది.



# రజనీ అభిమానులకు ముందే వచ్చిన దీపావళి

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్-2' గురువారం ప్రపంచ వ్యాప్తంగా పాన్ ఇండియా మూవీగా విడుదలైంది. ఈ సినిమాకు తొలి షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. థియేటర్ల వద్ద బాణసంచా కాలుస్తూ ముందుగానే దీపావళి వచ్చినట్టుగా సంబరాలు జరుపుకున్నారు. అలాగే, థియేటర్ల వద్ద కట్టిన భారీ కటౌట్లకు పాలాభిషేకాలు చేసి తలైవర్ పట్ల తమ భక్తిని చాటుకున్నారు. పలు ఆలయాల్లో సినిమా హిట్ కావాలని అభిమానులు ప్రత్యేక పూజలు చేశారు. ముఖ్యంగా ఫస్ట్ డే ఫస్ట్ షో తిలకించేందుకు రజనీకాంత్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ నటులు థియేటర్లకు క్యూకట్టారు. కోయంబేడులోని రోహిణి థియేటర్‌కు రజనీకాంత్ వీరాభిమాని, మాజీ అల్లుడు హీరో ధనుష్ తన ఇద్దరు కుమారులు యాత్ర, లింగాతో కలిసి వచ్చి సినిమా చూశారు. అలాగే, రజనీకాంత్ సతీమణి లత, పెద్ద కుమార్తె ఐశ్వర్య కూడా రోహిణి థియేటర్‌కు వచ్చి అభిమానులతో కలిసి సినిమా చూశారు. ఈ చిత్ర సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, నటి రమ్యకృష్ణ వెట్రి థియేటర్‌లోనూ, రజనీకాంత్ రెండో కుమార్తె సౌందర్య స్థానిక జాఫర్‌ఖాన్ పేటలోని కాశీ థియేటర్‌లో సినిమా చూశారు. థియేటర్ ముందు అభిమానులతో కలిసి సౌందర్య డ్యాన్స్ చేశారు. అదేవిధంగా రజనీకాంత్‌తో 'ధర్మన్' సినిమా తెరకెక్కిస్తున్న యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు, హీరో సూరి కూడా సినిమా చూసి ఎంజాయ్ చేశారు. 'జైలర్-2' సందడి తమిళనాడులోనే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరితో పాటు విదేశాల్లో కూడా కనిపించింది. సినిమా విడుదలను పురస్కరించుకుని రజనీకాంత్ అభిమానులు ఉదయం 5 గంటలకే థియేటర్ల వద్దకు మేళతాళాలు, డీజేలతో చేరుకుని నృత్యాలు చేస్తూ, బాణాసంచా పేలుస్తూ హంగామా సృష్టించారు.

**కాసాగ్రాండ్ ఉద్యోగుల పరుగులు**

సూపర్‌స్టార్ రజనీకాంత్ సినిమా వస్తుందంటే ఆయన అభిమానుల సంతోషం గురించి చెప్పాల్సిన పని లేదు. గురువారం ఆయన నటించిన 'జైలర్ 2' విడుదల నేపథ్యంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'కాసా గ్రాండ్'.. తమ సంస్థలో పని చేసే 3500 మంది ఉద్యోగులను మొదటి షోకు పంపించింది. వివిధ నగరాల్లో పని చేస్తున్న ఉద్యోగుల కోసం 'ఫస్ట్ డే ఫస్ట్ షో' ప్రదర్శన ఏర్పాటు చేసింది.



# పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో డ్యూడ్

కన్నడ, తెలుగు, మలయాళ భాషల్లో రూపుదిద్దుకుంటున్న సినిమా 'డ్యూడ్'. ఫుట్ బాల్ నేపథ్యంలో బలమైన భావోద్వేగాలతో సాగే ఈ చిత్రాన్ని ఫుట్ బాల్ ప్రేమికుడైన స్వర్గీయ పునీత్ రాజ్ కుమార్‌కు అంకితం చేస్తున్నారు. ఈ సినిమాను తేజ్ డైరెక్ట్ చేస్తూ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తి అయ్యిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని తేజ తెలిపాడు. అతి త్వరలోనే 'డ్యూడ్' మూవీ టీజర్ విడుదల కానుంది.

ఈ సందర్భంగా తేజ్ మాట్లాడుతూ, 'హీరోగా, డైరెక్టర్ గా 'డ్యూడ్' ఔట్ పుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. రష్ చూసుకుంటుంటేనే చాలా ఎగ్జైటింగ్ గా ఉంది. ఎప్పుడెప్పుడు ఆడియన్స్ తో కలిసి థియేటర్స్ లో సినిమా చూసుకుంటామా అని చాలా ఆత్రంగా ఉంది. సినిమా ఇంత బాగా రావడానికి కారకులైన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. త్వరలో టీజర్ రిలీజ్ చేసి, అప్పటి నుంచి ప్రచార కార్యమాలు ముమ్మరం చేస్తాం' అని అన్నారు. రంగాయన రఘు ఫుట్ బాల్ కోచ్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఇదే ఏడాదిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఏక కాలంలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న రాఘవేంద్ర రాజ్ కుమార్ ఈ చిత్రానికి 'స్క్రిప్ట్ కన్సల్టెంట్'గా కూడా వ్యవహరించడం విశేషం. శాన్య కావేరమ్మ, మేఘ, మోహిత, ధృతి, అనర్ఘ్య, దీపాలి పాండే, సిరి, ఎవాంజిలిన్, సోను తీర్ధ గౌడ్, యశస్విని, మెర్సి, మోనిషా... ఫుట్ బాల్ అంటే పడి చచ్చిపోయే ధీర వనితలుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సుందర్ రాజా, స్పర్శ రేఖ, విజయ్ చందూర్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. పనోరమిక్ స్టూడియోస్ పతాకంపై ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'జింకే మారి' ఫేమ్ ఎమిల్ మహమ్మద్ సంగీతం సమకూర్చుతున్నారు. 'అలా మొదలైంది' ఫేమ్ ప్రేమ్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: తేజ్.



# లైఫ్ పార్టనర్ ముందు ఎలా ఉండాలంటే..

**తనకు వచ్చే జీవిత భాగస్వామి ముందు కూడా నేను నేనుగా ఉండాలని యువ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి అంటున్నారు.**

తనకు వచ్చే జీవిత భాగస్వామి ముందు కూడా నేను నేనుగా ఉండాలని యువ హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి అంటున్నారు. ఆమె తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, లైఫ్ పార్టనర్ తదితర అంశాలపై మనసువిప్పి మాట్లాడారు. 'ప్రేమ బంధంలో స్నేహం చాలా ముఖ్యం. సినిమాల్లో లోతైన ప్రేమ కథల్లో నటించినప్పటికీ నిజ జీవితంలో మాత్రం సరళమైన, సంతోషకరమైన ప్రేమకథలనే ఇష్టపడతాను. బాధ, విరహంతో కూడిన ప్రేమకథలు చూసి చూసి విసిగిపోయాను. నేటి తరంలో ప్రేమ బంధాలను వర్ణించడానికి ఉపయోగించే పదాలు కూడా గందరగోళంగా ఉన్నాయి. అలాగే, నేటి యువతకు ప్రేమపట్ల దృక్కోణం కూడా మారిపోయింది. ప్రేమించిన వ్యక్తి ముందు స్వేచ్ఛగా, రక్షణగా ఉండాలని కోరుకుంటాను. నా జీవిత భాగస్వామి దగ్గర కూడా స్వేచ్ఛగా ఉంటూ మనసులో ఉన్నది చెప్పగలగాలి. ఒక చిన్నపిల్లలా ఉండాలి. ఎలాంటి దాపరికాలు లేకుండా పారదర్శకంగా నిజాయితీగా ఉండాలని కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and Printed at **SURYA DIGITAL PRINTERS,** H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:-TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com